AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 139 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 29-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

తెలంగాణలో భారీగా డీఎస్పీల బదిలీలు.. 44 మందికి స్థానచలనం 2లో



జర్నలిస్టులను చంపేస్తారా? అవసరమైతే కేటీఆర్ ఇంటికి వెళతా! 2లో

## క్యూఆర్ స్కాన్ ద్వారా బాబు మోసాలు బయటపెడతాం

### మీ మ్యానిఫెస్టో.. బాండ్లను ప్రజలకు చూపిస్తాం

కూటమి ప్రభుత్వం ప్రజల్ని మోసం చేసిందని.. హామీల గురించి అడిగితే తాట తీస్తామంటున్నారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మండిపడ్డారు.



"నాలుక మందంతో కార్యక్రమాలు చేస్తే ప్రజల తరఫున ఉద్యమిస్తాం. కాకినాడ జిల్లా: కూటమి ప్రభుత్వం ప్రజల్ని మోసం చేసిందని.. హామీల గురించి అడిగితే తాట తీస్తామంటున్నారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. ఆ పార్టీ మిగతా 2లో

## పేదలకు సొంతింటి కలలు కనే హక్కు కూడా లేకుండా చేశారు



దేశంలో పెరిగిపోతున్న ఇళ్ల ధరలపై లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు.

దేశంలోని బడా సిటీల్లో ఇళ్లు కొనుక్కోవాలంటే ధనవంతులకు కూడా 100 ఏళ్లు పడుతుందని వచ్చిన ఒక వార్తను రాహుల్.. తన వాట్సాప్ ఛానెల్‌లో షేర్ చేశారు.

దేశంలో పెరిగిపోతున్న ఇళ్ల ధరలపై లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని బడా సిటీల్లో ఇళ్లు కొనుక్కోవాలంటే ధనవంతులకు కూడా మిగతా 2లో

## జగన్‌రెడ్డికి శవ రాజకీయాలు వెన్నతో పెట్టిన విద్య

### గవర్నర్‌ను కలవడం విడ్డూరంగా ఉంది

జగన్‌రెడ్డికి శవ రాజకీయాలు వెన్నతో పెట్టిన విద్య అని కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు ధ్వజమెత్తారు.

ఐదేళ్ల వైసీపీ పాలనలో లిక్కర్ మాఫియా, ఇసుక మాఫియా, భూ మాఫియాతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు.



జగన్‌రెడ్డికి శవ రాజకీయాలు వెన్నతో పెట్టిన విద్య అని కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు ధ్వజమెత్తారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో లిక్కర్ మాఫియా, ఇసుక మాఫియా, భూ మాఫియాతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు. మిగతా 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైనా డైలీ సీరియలా?



- కాంగ్రెస్, బీఆర్ఎస్ ములాఖత్ అయి ప్రజలను ఆగం చేస్తున్నాయని ఇందుకు కాళేశ్వరం కమిషన్ విచారణ, ఫోన్ ట్యాపింగ్ విచారణ నిదర్శనం అని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.
- ఫోన్ ట్యాపింగ్ కేసులో నామమాత్రపు విచారణ చేపడుతున్నారని ఇందులో తప్పు చేసిన ఒకడిని అరెస్టు చేసే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ ములాఖత్ అయి ప్రజలను ఆగం చేస్తున్నాయని ఇందుకు కాళేశ్వరం కమిషన్ విచారణ, ఫోన్ ట్యాపింగ్ విచారణ నిదర్శనం అని మిగతా 2లో

## డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తాం

### డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి

### యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది

### యువతను సరైన మార్గంలో పెట్టాలి

"తెలంగాణ అంటేనే ఉద్యమాలు, పోరాటాలకు పురిటిగడ్డ.

ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ డ్రగ్స్ హబ్‌గా మారితే విఫలమైనట్టేనన్న ముఖ్యమంత్రి

గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తామని ప్రమాణ స్వీకారం రోజే చెప్పానన్న రేవంత్

డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన

విద్యాసంస్థల్లో డ్రగ్స్ కనిపిస్తే యాజమాన్యాలదే బాధ్యత అని స్పష్టం

ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం ప్రసంగించారు. తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

హైదరాబాద్: ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదాపూర్‌లోని మిగతా 2లో

గంజాయి అమ్మే వారి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలి. విద్యాసంస్థల్లో డ్రగ్స్ కనిపిస్తే యాజమాన్యాలదే బాధ్యత. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది" అని సీఎం తెలిపారు.



## మాటిచ్చి తప్పడం రేవంత్‌కు అలవాటు



- కుటుంబ పోషణ భారంగా మారి రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు.
- పటన్‌చెరు లో ఆయనను ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆటో కార్మికుల జీవితం దయనీయంగా మారిందని అన్నారు.

కుటుంబ పోషణ భారంగా మారి రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మిగతా 2లో

## ఆ 400 కేజీల యురేనియం.. తరలించే అవకాశమే లేదు

ఇరాన్ అణుకేంద్రాలపై ఇజ్రాయెల్, అమెరికా దేశాలు ఇటీవల పెద్దఎత్తున దాడులు చేసిన సంగతి తెలిసిందే.



ఇరాన్ అణుకేంద్రాలపై ఇజ్రాయెల్, అమెరికా దేశాలు ఇటీవల పెద్దఎత్తున దాడులు చేసిన మిగతా 2లో

## జనాభా కుప్పకూలుతోంది.. కనీసం ముగ్గురు పిల్లల్ని కనండి

జననాల రేటు తగ్గడం మానవాళికి పెను ముప్పన్న మస్క్

జనాభా స్థిరత్వానికి 2.7 సంతానోత్పత్తి రేటు అవసరమని తాజా అంచనా



టెస్లా, స్పేస్ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. ప్రపంచం జనాభా సంక్షోభం దిశగా పయనిస్తోందని, వేగంగా మిగతా 2లో

## ఇజ్రాయెల్‌పై విజయం సాధించాం, అమెరికాను చిత్తు చేశాం

ఇజ్రాయెల్‌పై ఇరాన్ విజయం సాధించిందని ఖమేనీ ప్రకటన

'మోసపూరిత జియోనిస్ట్ పాలన'ను చిత్తు చేశామని వ్యాఖ్య



ఇజ్రాయెల్‌పై ఇరాన్ 'విజయం' సాధించిందని, అమెరికాను కూడా చావుదెబ్బ తీశామని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్‌ను నేరుగా ప్రస్తావించకుండా, "మోసపూరిత జియోనిస్ట్ పాలన" అంటూ సంబోధించారు. మిగతా 2లో

## విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం



2లో

- 'ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్' భవనం ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి
- పునరుత్పాదక విద్యుత్‌తో పని చేసే ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్ (ఈసీబీసీ) భవనాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు.
- 50 శాతం విద్యుత్ ఆదా అయ్యేలా విశాఖపట్నంలో ఈసీబీసీ భవనాన్ని నిర్మించారు.

## ఎవరు అడ్డొచ్చినా తొక్కుకుంటూ పోతాం

### గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటిస్తున్నాం

### గత ప్రభుత్వం గంజాయి కట్టడిలో విఫలమైంది

'ఈగల్' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా గంజాయిపై ప్రత్యేక నిఘా

26 జిల్లాల్లో నార్కోటిక్స్ సెల్స్,

పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌ల ఏర్పాటు

మద్యం ఆదాయంలో 2 శాతం డ్రగ్స్ నిర్మూలనకు కేటాయింపు

గంజాయి బ్యాచ్‌కు సహకరించిన వారికి గుణపాఠం తప్పదని హెచ్చరిక

గంజాయి బ్యాచ్‌కు సహకరిస్తే.. గుణపాఠం తప్పదు: చంద్రబాబు

గత ప్రభుత్వం గంజాయి కట్టడిపై దృష్టి పెట్టలేదని సీఎం చంద్రబాబు అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే గతంలో తెదేపా కార్యాలయంపై దాడి చేశారని మండిపడ్డారు.

గుంటూరు: గత ప్రభుత్వం గంజాయి కట్టడిపై దృష్టి పెట్టలేదని సీఎం చంద్రబాబు అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే గతంలో తెదేపా కార్యాలయంపై దాడి చేశారని మండిపడ్డారు. గంజాయి,

మిగతా 2లో



## మామిడి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా చర్యలు చేపట్టండి'



2లో

- దేశంలో అత్యధికంగా మామిడి సాగు జరిగే ఆంధ్రప్రదేశ్‌లో రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని కేంద్రానికి తెలియజేశారు తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి.
- రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఆ 400 కేజీల యురేనియం.. తరలించే అవకాశమే లేదు

సంగతి తెలిసిందే. ఈ దాడుల నేపథ్యంలో 60 శాతం శుద్ధి చేసిన 400 కిలోల యురేనియంను ముందుగానే అక్కడినుంచి తరలించినట్లు టెహ్రాన్ చెబుతోంది.తాజాగా దీనిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందిస్తూ.. దాన్ని ఫోర్డో అణుకేంద్రం నుంచి తీసుకెళ్లలేదని పేర్కొన్నారు.'ఆ ప్రాంతంలో ఉన్న కార్లు, చిన్నపాటి ట్రక్కులు అక్కడి పరికరాలను కప్పి ఉంచడానికి ప్రయత్నిస్తున్న కార్మికులవి. దాన్ని అక్కడినుంచి తీసుకెళ్లలేదు.

## జనాభా కుప్పకూలుతోంది.. కనీసం ముగ్గురు పిల్లల్ని కనండి

పడిపోతున్న జననాల రేటు మానవాళి మనుగడకే పెను ముప్పుగా పరిణమిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలను ఎక్కువగా కనడం ద్వారానే ఈ ప్రమాదం నుంచి బయటపడగలమని ఆయన పిలుపునిచ్చారు.ఎక్స్ వేదికగా ఓ వినియోగదారు చేసిన పోస్టుకు మస్క్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫార్చ్యూన్ నివేదికను ఉటంకిస్తూ.. జనాభా స్థిరంగా కొనసాగాలంటే ఒక మహిళకు సగటున 2.1 మంది పిల్లలు సరిపోరని, ఆ సంఖ్య 2.7గా ఉండాలని శాస్త్రవేత్తలు ఇప్పుడు చెబుతున్నారని ఆ పోస్టులో పేర్కొన్నారు.

## ఇజ్రాయెల్‌పై విజయం సాధించాం, అమెరికాను చిత్తు చేశాం

ఈ మేరకు ఆయన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా స్పందించారు."ఎంత గందరగోళం సృష్టించినా, ఎన్ని ప్రకటనలు చేసినా, జియోనిస్ట్ పాలన ఆచరణాత్మకంగా ఇస్లామిక్ రిపబ్లిక్ దెబ్బలకు చిత్తయి, నలిగిపోయింది" అని ఖమేనీ ఒక పోస్టులో పేర్కొన్నారు. దేశ ప్రజలకు ఈ 'విజయం' పట్ల అభినందనలు అంటూ పోస్టు చేశారుఆ వెంటనే అమెరికాను లక్ష్యంగా చేసుకుని మరో పోస్ట్ చేశారు. "మన ప్రియమైన ఇరాన్ అమెరికా ప్రభుత్వంపై సాధించిన విజయానికి నా అభినందనలు. జియోనిస్ట్ పాలన పూర్తిగా నాశనమవుతుందని భావించిన అమెరికా ప్రభుత్వం, దానిని కాపాడేందుకే నేరుగా యుద్ధంలోకి దిగింది. కానీ ఏమీ సాధించలేకపోయింది" అని ఖమేనీ అన్నారు.గల్ఫ్‌లో మోహరించిన అమెరికా దళాలపై ఇరాన్ ప్రతీకార దాడిని కూడా ఖమేనీ ప్రస్తావించారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ అమెరికా చెంప చెళ్లుమనిపించింది. ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా స్థావరాల్లో ఒకటైన అల్-ఉదీద్ వైమానిక స్థావరంపై దాడి చేసి నష్టం కలిగించింది" అని ఆయన తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైనా డైలీ సీరియలా?

బీజేపీ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో నామమాత్రపు విచారణ చేపడుతున్నారని ఇందులో తప్పు చేసిన ఒకడిని అరెస్టు చేసే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసులో నిందితులను సిట్ ఎందుకు అరెస్టు చేయడం లేదని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ తో సంబంధం లేని కాంగ్రెస్ నాయకులను సిట్ విచారణకు పిలుస్తోందని దుయ్యబట్టారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో తన ఫోన్ ట్యాపింగ్ చేసి నన్ను నా కుటుంబ సభ్యులను హరాస్మెంట్ చేశారు. ఈ విషయంలో నేను పదిసార్లు నాటి డీజీపీకి ఫిర్యాదు చేశానన్నారు. నేను చెప్పేందుకు సిద్ధంగా ఉన్నా నన్ను ఎందుకు పిలవడం లేదు? అని ప్రశ్నించారు. ఇవాళ నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీస్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రొజుకు ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు. ఆధారాలను ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతూ టైమ్ పాస్ చేస్తున్నారని ఇదేనా గాంధీ భవన్, తెలంగాణ భవన్ పంచాయతీనా అని విమర్శించారు.

## మాటిచ్చి తప్పడం రేవంత్‌కు అలవాటు

పటన్‌చెరు లో ఆయనను ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆటో కార్మికుల జీవితం దయనీయంగా మారిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను బీఆర్ఎస్ పార్టీ ముందుండి నడిపించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని.. అవన్నీ ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని అన్నారు. ఎన్నికల ముందు ఏడాదికి వారికి రూ.12 వేలు భృతి ఇస్తామన్న హామీ ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు.

## పేదలకు సొంతింటి కలలు కనే హక్కు కూడా లేకుండా చేశారు

100 ఏళ్లు పడుతుందని వచ్చిన ఒక వార్తను రాహుల్..తన వాట్సాప్ ఛానెల్‌లో షేర్ చేశారు. ఈ క్రమంలో ఎన్డీయే ప్రభుత్వంపై పరోక్షంగా చురకలేసిన ఆయన.. 'ఎవరైనా వచ్చి జీడీపీ లెక్కలు చెప్తే.. వాళ్లకు మీ ఇంటి బడ్జెట్‌లోని వాస్తవాలను చూపించండి' అన్నారు. మహారాష్ట్రలోని టాప్ 5 శాతం ధనికులు కూడా వందేళ్లు డబ్బు దాచుకుంటేనే ఇల్లు కొనుగోలు చేయగలరని సదరు రిపోర్టు పేర్కొంది.ఇదే విషయాన్ని ప్రస్తావించిన రాహుల్.. 'చాలా పెద్ద సిటీల్లో ఇదే పరిస్థితి. ఈ సిటీల్లో అవకాశాల కోసం కష్టపడుతూ ఉంటారు. ఇక సేవింగ్స్ ఎక్కడి నుంచి వస్తాయి?' అని ప్రశ్నించారు.

## మామిడి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా చర్యలు చేపట్టండి'

ఢిల్లీ : దేశంలో అత్యధికంగా మామిడి సాగు జరిగే ఆంధ్రప్రదేశ్‌లో రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని కేంద్రానికి తెలియజేశారు తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు గురుమూర్తి లేఖ రాశారు. ఎంపీ గురుమూర్తి రాసిన లేఖలో పేర్కొన్న అంశాల్లో కొన్ని.. చత్తూరు, తిరుపతి జిల్లాల్లో మామిడి సాగు దెబ్బతిన్నది -రైతులు దిగులులో ఉన్నారు. కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ.12 కంటే వాస్తవంగా ధర కేవలం రూ.1 నుంచి రూ.4/kg మాత్రమే అందుతుంది ధర పతనం వల్ల 52 ప్రాసెసింగ్ యూనిట్లలో 28 మూతపడ్డాయి

## విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం

విశాఖపట్నం: పునరుత్పాదక విద్యుత్‌తో పని చేసే ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్ (ఈసీబీసీ) భవనాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు.50 శాతం విద్యుత్ ఆదా అయ్యేలా విశాఖపట్నంలో ఈసీబీసీ భవనాన్ని నిర్మించారు. ఈసీబీసీ నిబంధనలకు అనుగుణంగా రూ.14 కోట్లతో ఈ నిర్మాణం చేపట్టారు.ఏపీలో పునరుత్పాదక విద్యుత్‌తో పని చేసే ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్ భవనాన్ని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇవాళ(శుక్రవారం) ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 50 శాతం విద్యుత్ ఆదా అయ్యేలా విశాఖపట్నంలో ఈసీబీసీ భవనాన్ని నిర్మించారు. ఈసీబీసీ నిబంధనలకు అనుగుణంగా రూ.14 కోట్లతో ఈ నిర్మాణం చేపట్టారు. రాష్ట్రంలో కరెంట్ ఛార్జీలు పెంచబోమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.విద్యుత్ ఛార్జీలు పెంచకూడదని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలిచ్చారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు 24 గంటలు, రైతులకు 9 గంటల నిరంతరమైన నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఈ తరుణంలో వచ్చే ఎన్నికల(2029) నాటికి విద్యుత్ ఛార్జీలు తగ్గించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

## జర్నలిస్టులను చంపేస్తారా? అవసరమైతే కేటీఆర్ ఇంటికి వెళతా!

హైదరాబాద్ లోని మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై బీఆర్ఎస్ వర్గీయులు దాడి చేశారంటూ ఛానల్ ఎండీ వంశీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ దాడిని ఖండించారు. నిరసన వ్యక్తం చేయాలనుకుంటే రాళ్లు, రాడ్లు వంటి ఆయుధాలు ఎందుకు తెచ్చారని ఆయన ప్రశ్నించారు. శాంతియుతంగా కార్యాలయం ఎదుట నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికీ ఇలాంటి దాడులకు పాల్పడటం దుర్మార్గమని అన్నారు. ఒకవేళ మహాన్యూస్ ఏదైనా తప్పు చేసి ఉంటే క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.ఇలాంటి దాడులను ప్రజలు హర్షిస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ఇరవై మందికి పైగా కర్రలు, రాళ్లతో దాడి చేస్తుంటే తమ సిబ్బంది ప్రాణాలకు తెగించి వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆయన తెలిపారు.జర్నలిస్టులపై దాడులు చేస్తే వారి ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులను చంపేస్తారా? సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు? అని ఆయన ప్రశ్నించారు. ఈ దాడి మంచి చేస్తుందా, చెడు చేస్తుందా అని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆలోచించాలని సూచించారు. కొందరు ఈ దాడికి మద్దతు పలుకుతున్నారని, ఇలాంటి ఘటనలు ఎదురైతే వారిని ఎవరు కాపాడుతారని ఆయన ప్రశ్నించారు. ఈ దాడిపై మహాన్యూస్ తప్పకుండా పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.దాడి చేసింది బీఆర్ఎస్ కార్యకర్తలు, కేటీఆర్ అనుచరులని అర్థమవుతోందని వంశీ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ గురించి, తమ నాయకుడి గురించి ఎందుకు మాట్లాడుతున్నారని దాడి చేసిన వారు నినాదాలు చేశారని ఆయన తెలిపారు. నరికేస్తాం, చంపేస్తాం, పొడిచేస్తామని బెదిరించారని ఆయన వాపోయారు. కేసీఆర్ నాయకత్వంలోని పార్టీలో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం ఏమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజాన్ని ఎటువైపు తీసుకువెళుతున్నారని ప్రశ్నించారు.మేము ఏదైనా తప్పు చేసి ఉంటే నిలదీయవచ్చని వంశీ అన్నారు. అవసరమైతే తాను కేటీఆర్ ఇంటికి వెళతానని లేదా కేటీఆర్ తన స్టూడియోకు రావొచ్చని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణలో భారీగా డీఎస్పీల బదిలీలు.. 44 మందికి స్థానచలనం

తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో భారీగా బదిలీలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 44 మంది డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) స్థాయి అధికారులను బదిలీ చేస్తూ డీజీపీ జితేందర్ శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం కోసం ఈ బదిలీలు చేపట్టారు.బదిలీల్లో భాగంగా పలువురు అధికారులకు కీలక పోస్టింగులు కేటాయించారు. బదిలీ అయిన వారిలో వై. నాగేశ్వరరావును సైబరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) ఏసీపీగా నియమించారు. అదేవిధంగా, ఆకుల చంద్రశేఖర్‌కు మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీగా, సంపత్‌కుమార్‌కు రాచకొండ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏసీపీగా బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న డీఎస్పీలకు స్థానచలనం కల్పిస్తూ ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.

# డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తాం

శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం ప్రసంగించారు.తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు."తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం. ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు.. మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు. మాదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరిహద్దులో అడుగు పెట్టాలంటే ఒకటికి వంద సార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చా.యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది. అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకుంది. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి యువతను సరైన మార్గంలో పెట్టాలి, అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాం. యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పౌరులపై కూడా ఉంది. పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించుకోవాలి. సబ్జెక్ట్, పీఈటీలను నియమించుకున్నట్టే బిహేవియర్ అబ్జర్వర్స్‌ను నియమించుకోవాలి.చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌లలో గంజాయి, డ్రగ్స్ కలిపి విక్రయిస్తున్నారు. గంజాయి అమ్మే వారి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలి. విద్యాసంస్థల్లో డ్రగ్స్ కనిపిస్తే యాజమాన్యాలదే బాధ్యత. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది" అని సీఎం తెలిపారు. సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. యువతకు మంచి సందేశం ఇవ్వాలని, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు" అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు...తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఐటీ, ఫార్మా రంగాల్లో దేశానికే తలమానికంగా నిలుస్తోందని, అలాంటిది గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అది మనందరి వైఫల్యమే అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నాడు మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే డ్రగ్స్ మాఫియాకు గట్టి హెచ్చరిక చేశానని, తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు కన్నెత్తి చూసినా వారి వెన్ను విరుస్తామని స్పష్టం చేశానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. "తెలంగాణ అంటేనే ఉద్యమాలు, పోరాటాలకు పురిటిగడ్డ. అలాంటి గడ్డ డ్రగ్స్‌కు నిలయంగా మారితే అది రాష్ట్రానికే అవమానకరం" అని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి కోరల్లో చిక్కుకుంటున్నారని, ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని హెచ్చరించారు. శత్రుదేశాలు ఒక దేశాన్ని దెబ్బతీయడానికి ఎలాంటి మార్గాలైనా ఎంచుకోవచ్చని, కొవిడ్ లాంటి వైరస్‌లను లేదా డ్రగ్స్‌ను కూడా ప్రయోగించవచ్చని అభిప్రాయపడ్డారు. మాదకద్రవ్యాలు రవాణా చేసే వారు తెలంగాణ సరిహద్దుల్లోకి అడుగుపెట్టాలంటేనే వణికిపోయేలా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రులకు, పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఒకప్పుడు యుద్ధాలు, సైనికులు అనగానే పంజాబ్ రాష్ట్రం గుర్తుకు వచ్చేదని, అలాంటి పంజాబ్ ఇప్పుడు డ్రగ్స్ మహమ్మారి కోరల్లో చిక్కుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. యువతను సరైన మార్గంలో నడిపించి, అభివృద్ధి పథంలోకి తీసుకురావాలనే లక్ష్యంతోనే కొత్త స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చామని తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న మన దేశానికి ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు రాకపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.డ్రగ్స్ నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, పౌరులు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సబ్జెక్టు టీచర్లు, పీఈటీలతో పాటు 'బిహేవియర్ అబ్జర్వర్స్'ను కూడా నియమించుకోవాలని యాజమాన్యాలకు సూచించారు. చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌ల రూపంలో కూడా గంజాయి, డ్రగ్స్‌ను విక్రయిస్తున్నారని, ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లో డ్రగ్స్ దొరికితే సంబంధిత యాజమాన్యాలదే పూర్తి బాధ్యత అన్నారు.గంజాయి సాగు, సరఫరా, విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ 'ఈగల్' బృందం నిరంతరం నిఘా పెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండ పాల్గొనడంపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. "ఎంత బిజీగా ఉన్నప్పటికీ, యువతకు మంచి సందేశం ఇవ్వాలనే తపనతో, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలనే ఆకాంక్షతో వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు" అని అన్నారు. ఈ సదస్సులో నిర్మాత దిల్‌రాజు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు అడ్డొచ్చినా తొక్కుకుంటూ పోతాం

డ్రగ్స్‌పై యుద్ధాన్ని ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఎవరు అడ్డువచ్చినా తొక్కుకుంటూ పోతామన్నారు. యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా గుంటూరులో నిర్వహించిన వాకథాన్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీకన్వెన్షన్‌లో విద్యార్థులు, యువతతో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు."రాబోయే రోజుల్లో ముఠా కక్షలకు వీల్లేదు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ తెదేపా. మతసామరస్యాన్ని కపాడుతాం. విద్వేషాలు రెచ్చగొట్టేవారిని అణచివేస్తాం. గంజాయి బ్యాచ్‌కు సహకరించిన వారికి గుణపాఠం చెబుతాం. గంజాయిని నిర్మూలించడం ప్రభుత్వం బాధ్యతే కాదు... అందరు కలిసి చర్యలు తీసుకోవాలి. ప్రతిపక్షాలు కూడా ముందుకురావాలి. ప్రజల్ని మెప్పించి ఓట్లు వేయించుకోండి.. తప్పుడు పనులతో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే కుదరదు. 2021లో దేశంలో మొత్తం గంజాయి సాగులో 50శాతం ఏపీ, ఒడిశా నుంచే పండించారు. నాడు ఈ కార్యకలాపాలకు విశాఖ కేంద్రంగా ఉండటం బాధ కలిగించింది " అని సీఎం అన్నారు." గంజాయికి బానిసలవ్వడం వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. గంజాయి వినియోగం వల్ల అసాంఘిక చర్యలకు పాల్పడుతూ జీవితం నాశనం చేసుకుంటున్నారు. మెడికల్ షాపుల్లోనూ మత్తుపదార్థాలు అమ్ముతున్నారు. 'ఈగల్' పేరుతో గంజాయిపై రాష్ట్ర వ్యాప్తంగా డేగ కన్ను ఉంటుంది. ఇప్పటికైనా మారకపోతే రాష్ట్రంలో ఉండేందుకు అర్హత లేదు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే.. అదే వారికి చివరి రోజు అవుతుంది. 26 జిల్లాల్లో నార్కోటిక్స్ సెల్స్ ఏర్పాటు చేశాం. పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశాం. 1972కు మెసేజ్ పంపితే కాపాడే బాధ్యత తీసుకుంటాం. మద్యం ఆదాయంలో 2శాతం డ్రగ్స్ నిర్మూలనకు ఖర్చు చేస్తాం. రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో 56 డీఅడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. డ్రగ్స్ వ్యతిరేక ప్రచారానికి సినీనటులు కూడా ముందుకురావాలి. ప్రజా చైతన్యం కోసం కృషి చేయాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హెూం మంత్రి అనిత, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల మహమ్మారిని కూకటివేళ్లతో పెకిలిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వీటిపై యుద్ధం ప్రకటిస్తున్నామని, ఈ పోరాటంలో ఎవరు అడ్డువచ్చినా ఉపేక్షించేది లేదని, వారిని తొక్కుకుంటూ ముందుకెళతామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో గంజాయి నియంత్రణ పూర్తిగా గాలికొదిలేశారని, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడినందుకు టీడీపీ కార్యాలయంపై దాడులు చేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా నాడు గుంటూరులో నిర్వహించిన వాకథాన్‌లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీకన్వెన్షన్‌లో విద్యార్థులు, యువతతో జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. "రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ముఠా కక్షలకు తావులేదు. రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అణచివేసింది తెలుగుదేశం పార్టీయే. మతసామరస్యాన్ని కాపాడతాం, విద్వేషాలు రెచ్చగొట్టేవారిని ఉపేక్షించం. గంజాయి బ్యాచ్‌కు అండగా నిలిచిన వారికి తగిన గుణపాఠం చెబుతాం" అని సీఎం ఉద్ఘాటించారు.గంజాయి నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు కూడా కలిసిరావాలని కోరారు. "ప్రజలను మెప్పించి ఓట్లు వేయించుకోవాలి కానీ, తప్పుడు పనులతో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే కుదరదు. 2021లో దేశవ్యాప్తంగా పండిన మొత్తం గంజాయిలో 50 శాతం ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచే ఉత్పత్తి కావడం, దానికి విశాఖపట్నం కేంద్రంగా మారడం తీవ్ర ఆవేదన కలిగించింది" అని ఆయన అన్నారు.గంజాయికి బానిసలవడం వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని, యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల మెడికల్ షాపుల్లో కూడా మత్తుపదార్థాలు అమ్ముతున్నారన్న సమాచారం ఉందని తెలిపారు. "గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా 'ఈగల్' పేరుతో డేగ కన్ను వేసి ఉంచుతాం. ఇప్పటికైనా మారకపోతే అలాంటి వారు రాష్ట్రంలో ఉండేందుకే అనర్హులు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే, అదే వారికి చివరి రోజు అవుతుంది" అని తీవ్రంగా హెచ్చరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, "రాష్ట్రంలోని 26 జిల్లాల్లో నార్కోటిక్స్ సెల్స్ ఏర్పాటు చేశాం. పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌లు నెలకొల్పాం. ఎక్కడైనా ఇబ్బంది ఉంటే '1972' నంబర్‌కు మెసేజ్ పంపితే తక్షణమే రక్షణ చర్యలు తీసుకుంటాం. మద్యం ద్వారా వచ్చే ఆదాయంలో 2 శాతాన్ని డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలకు కేటాయిస్తాం. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో 56 డీ-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తాం" అని చంద్రబాబు ప్రకటించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం నిర్వహించేందుకు సినీనటులు కూడా ముందుకు రావాలని, ప్రజా చైతన్యం కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జగన్‌రెడ్డికి శవ రాజకీయాలు వెన్నతో పెట్టిన విద్య

శ్రీకాకుళంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 'వైసీపీ దళిత కార్యకర్త జగన్ కారు కింద పడి మరణిస్తే కనీసం పరామర్శ చేయాలన్న కనీస జ్ఞానం కూడా ఆయనకు లేదు.శాంతి భద్రతలకు వారే విఘాతం కలిగించి, తిరిగి వారే గవర్నర్‌ను కలవడం విడ్డూరంగా ఉంది. జగన్ అరాచకాలను గుర్తించిన ప్రజలు విసిగిపోయి, ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేసినా ఆయనలో ఏమాత్రం మార్పు లేదు. ఏడాది కూటమి పాలన బ్రహ్మాండంగా ఉంది. ప్రజలు సంతోషంగా ఉన్నారు. వైసీపీ మాయ మాటలను ప్రజలు నమ్మడం మానేశారు. ప్రజల ఆశీస్సులే మాకు శ్రీరామరక్ష. రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో మరింత ముందుకు తీసుకు వెళతాం' అని అన్నారు. రైతు సమ్మేళనం బహిరంగసభలో కూడా పాల్గొంటారని చెప్పారు. నిజామాబాద్ పర్యటనకు వచ్చిన కిషన్‌రెడ్డి ఎంపీ ధర్మపురి అర్వింద్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు.40 ఏళ్ల రైతుల ఆకాంక్ష, అనేక పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా కేంద్రం నిజామాబాద్‌కు పసుపు బోర్డు ప్రకటించిందన్నారు. ఎంపీ అర్వింద్ కృషితో రాష్ట్ర, జాతీయ పార్టీ నిర్ణయం, ప్రధాని మోదీ ఆశీ స్సులతో పసుపు బోర్డు ఏర్పడిందని చెప్పారు.సీనియర్ నేత, దివంగత ధర్మపురి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్‌షా ఆవిష్కరించనున్నట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలన్నారు.రేవంత్‌రెడ్డి టీపీసీసీ చీఫ్‌గా ఉన్న సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐతో విచారణ చేయించాలని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ పోలీసులపై తెలంగాణ పోలీసులే దర్యాప్తు చేస్తే న్యాయం జరగదన్నారు. సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించి సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి చాటుకోవాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. గురువారం నిజామాబాద్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ ప్రభుత్వం బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ట్యాపింగ్ కేసును సీబీఐకి ఇవ్వాలని పదే పదే కోరారని.. అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. రేవంత్ బీఆర్ఎస‌తో కుమ్మక్కు కాకపోతే ఆ కేసును వెంటనే సీబీఐకి ఇవ్వాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ట్యాపింగ్ విషయంలో బీజేపీ తరఫున హైకోర్టులో కేసు వేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులే ఫోన్ ట్యాపింగ్ చేశారని, ఇప్పుడు వారి చేతనే విచారణ ఎలా చేయిస్తారని ప్రశ్నించారు.పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ జిల్లా రైతుల దశాబ్దాల కల అని, కాంగ్రెస్ హయాంలో ఆ డిమాండ్‌ను పట్టించుకోలేదని విమర్శించారు. పసుపు బోర్డును ప్రారంభించేందుకు 29న కేంద్ర మంత్రులు అమిత్ షా, పీయూష్ గోయల్ వస్తున్నారని తెలిపారు. అదే రోజు డీఎస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నగరంలోని బైపాసరోడ్డు చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ డే ఫొటో ఎగ్జిబిషన్‌ను కిషన్ రెడ్డి తిలకించారు. కాగా, నిజామాబాద్‌లోని ఆర్యనగర్‌లో ఏర్పాటు చేయనున్న పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని కిషన్ రెడ్డి గురువారం పరిశీలించారు. ప్రారంభోత్సవానికి త్వరితగతిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో నిర్వహించనున్న రైతు సమ్మేళన సభ ప్రాంగణాన్ని పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరుతో ఇళ్లు నిర్మించినా కేంద్రం వాటికి ఇచ్చే నిధులను ఆపబోదని ఎంపీ ఈటల తెలిపారు. పేదలకు గూడు నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ విధానమని చెప్పారు. గరీబోళ్లకు రేషన్ బియ్యం కూడా కేంద్రమే ఇస్తోందని అన్నారు. ఎమర్జెన్సీ డే సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ఖమ్మంలో ఏర్పాటు చేసిన సెమినార్‌లో ఈటల పాల్గొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని నాటి ప్రధాని ఇందిరాగాంధీ అపహాస్యం చేశారని, నేడు కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగ పుస్తకాలను పట్టుకుని కల్లబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు.గో సంరక్షణ కోసం ఏడాది పొడవునా గోవధ నిషేధ చట్టాలను అమలు చేయాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. కేవలం బక్రీద్ సమయంలో హడావుడి చేసి ఆ తర్వాత నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు. బక్రీద్ సమయంలో గోవధ విషయంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం డీజీపీకి రాజాసింగ్ లేఖ రాశారు.

# క్యూఆర్ స్కాన్ ద్వారా బాబు మోసాలు బయటపెడతాం

విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తరాంధ్ర రిజనల్ కో-ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా, పార్లమెంటు పరిశీలకులు సూర్యనారాయణ రాజు, మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, తోట నరసింహం, వంగా గీతా, దవులూరి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.బొత్స మాట్లాడుతూ.. "నాలుక మందంతో కార్యక్రమాలు చేస్తే ప్రజల తరపున ఉద్యమిస్తాం. ఇదిగో చంద్రబాబు.. ఇదిగో పవన్ అంటూ మీ మ్యానిఫెస్టో.. బాండ్లను ప్రజలకు చూపిస్తాం. అధికారంలోకి వచ్చి ఏడాది అయ్యింది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఏం చేశారని అడుగుదాం. టక్కుటమార విద్యలతో ప్రజల్ని మోసం చేస్తే కుదరదు. తాట తీస్తాం, తోకలు కట్ చేస్తాం అంటున్నారు.అక్రమ కేసులు పెట్టి.. చట్టాన్ని చేతిలో తీసుకుంటే వైఎస్సార్‌సీపీ పని అయిపోతుందని కూటమి ప్రభుత్వం అనుకుంటుంది. ఇది ప్రజాస్వామ్యం అని గుర్తుపెట్టుకోండి. వైఎస్ జగన్ సత్తెనపల్లి పర్యటనలో ప్రభుత్వం ఎంత డ్రామా ఆడింది. సింగయ్య ప్రమాదంపై ఒక ఎస్పీ రెండు సార్లు మాట్లాడటం రాజకీయాల్లో ఎప్పుడైనా చూశామా?" అంటూ బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.కురసాల కన్నబాబుమాట్లాడుతూ.. వైఎస్ జగన్‌ను ఓడించడం తన వల్ల కాదని చంద్రబాబు కూటమి కట్టాడు. అందమైన అబద్దాలను హామీలుగా ఇచ్చాడు. ఎన్నికల్లో చంద్రబాబు అబద్ధమే గెలిచింది. ప్రజలు.. ప్రతిపక్షం నోరెత్తకుండా బెదిరింపు ధోరణితో కూటమి ప్రభుత్వం పాలన చేస్తుంది. అందుకే "బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ" పేరుతో వైఎస్సార్‌సీపీ ప్రజల్లోకి వెళు_ంది.క్యూఆర్ కోడ్‌ను ఫోన్‌లో స్కాన్ చేస్తే టీడీపీ ప్రజాగళం పేరుతో మ్యానిఫెస్టో వస్తుంది. సూపర్ సిక్స్ ఉమ్మడి మ్యానిఫెస్టో వస్తుంది. మొట్టమెదటి సారిగా రైతులకు పెట్టుబడి సాయం అందించిన నాయకుడు వైఎస్ జగన్. దీనిని చంద్రబాబు కాపీ కొట్టారు. షణ్ముక వ్యూహం పేరుతో కూటమి పార్టీలు మరికొన్ని హామీలు ఇచ్చాయి. 50 ఏళ్లు నిండినా ఎస్సీ, బీసీలకు పెన్షన్ ఇస్తానని.. నోటికొచ్చిన హామీలను చంద్రబాబు ఇచ్చారు. ఇస్తానన్న సూపర్ సిక్స్ పథకాలే అమలు చేయడం లేదు. ప్రజల్ని నమ్మించడానికి చంద్రబాబు అనేక ఎత్తుగడలు వేశాడు"అని కన్నబాబు మండిపడ్డారు.కూటమి ఎన్నికల హామీలను అమలు చేసేలా ప్రజలతో కలిసి పోరాడతాందాడిశెట్టి రాజా మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు ఇచ్చిన షణ్ముక వ్యూహం హామీ అమలు చేయాలి. కుమారస్వామీ పేరు మీద విడుదల చేసిన మేనిఫెస్టోలో హామీలను అమలు చేయాలి. కాపులకు ఐదేళ్లలో రూ.15 వేలు కోట్లు ఇస్తానని పవన్ చెప్పారు. వైఎస్ జగన్ ఫైనాన్స్ ఇంజనీరింగ్ వల్ల ఖాజనా ఎప్పుడు నిండుగా ఉండేది. కాలర్ పట్టుకుని హామీలు అమలు చేయమని అడుగుతాం. చంద్రబాబు ఎన్నికల్లో 143 హామీలు ఇచ్చాడు. చంద్రబాబు చేసిన వంచనను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'ఆయన అప్పులు చేశారని, ఆ అప్పులను తన హయాంలోనే తిరిగి చెల్లించారని ఆమె తెలిపారు. ఈ రోజు ఉదయం జూబ్లీహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల మేర అప్పు చేసిందని కవిత ఆరోపించారు. ఇంత భారీగా అప్పులు చేసినా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, మరి ఆ డబ్బంతా ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు.తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీ జరిగిన తర్వాతే ఏపీలోని బనకచర్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని కవిత ఆరోపించారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడేందుకు భయపడి బనకచర్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మౌనం వహిస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ బిర్యానీ తినిపించి బనకచర్ల నీళ్లను చంద్రబాబుకు అప్పగిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ గతంలోనే "ఆంధ్రా బిర్యానీ" గురించి చెప్పారని గుర్తుచేశారు.బనకచర్ల ప్రాజెక్టు ద్వారా మెగా కంపెనీకి లబ్ధి చేకూర్చేందుకే దీనిని నిర్మిస్తున్నారని కవిత మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆంధ్రాలో మేధావులు కూడా సమావేశమయ్యారని కవిత తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి "అవినీతి చక్రవర్తి" అనే బిరుదు ఇస్తున్నామని, ఆయన అవినీతిపై జాగృతి ఆధ్వర్యంలో ఒక బుక్‌లెట్ ప్రచురించి రాష్ట్రవ్యాప్తంగా పంచుతామని కవిత ప్రకటించారు.18 నెలల పాలనలో రెండు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాము తెచ్చిన అప్పులతో కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ కడుతున్నామని సీఎం అంటున్నారని, కానీ రెండు లక్షల కోట్లు అప్పు చేసినా పింఛన్లు, మహాలక్ష్మి పథకం సరిగా అమలు కావడం లేదని విమర్శించారు. కేసీఆర్ ఆర్ఈసీ వద్ద అప్పులు తెచ్చి ప్రాజెక్టులు కట్టారని, ఆ అప్పులను తిరిగి చెల్లించారని, ఆర్ఈసీ సంస్థ కేసీఆర్ ప్రభుత్వానికి 'ఏ' గ్రేడ్ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్ఈసీకి కట్టాల్సిన రూ.1,320 కోట్లను జూన్ 28 లోపు

# పిడిపిఎస్ ద్వారా కార్పొరేట్ కంపెనీల చేతిలోకి పత్తి కొనుగోలు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్న చైనా రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్...

సోషలిస్టు, సెక్యులర్ పదాల తొలగింపు చర్యలను ప్రతిఘటించాలి....

సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం, బొంతుల పిలుపు....






**వైరా జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** టిడిపిఎస్ ద్వారా కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి పత్తి కొనుగోలు వెళ్తుందని సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గొంతు రాంబాబు లు అన్నారు. శనివారం నాడు వైరా రూరల్ మండలస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు వైరా మండలంలోని గన్నవరంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను చైనా రేర్ ఎర్త్ (మట్టి) కుదిపేస్తుందని చెప్పారు. రాజ్యాంగం నుండి సోషలిస్ట్, సెక్యులర్ పదాల తొలగింపును వ్యతిరేకిస్తూ ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. పత్తి కొనుగోళ్ల బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పించుకొని కార్పొరేట్ కంపెనీల చేతిలో పెట్టబోతున్నదని జోస్యం చెప్పారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా కనీస మద్దతు ధర (ఎంఎస్పి) హత్తు కొనుగోలు పద్ధతికి మోడీ ప్రభుత్వం స్వస్తి పలికి ధర వ్యత్యాస చెల్లింపు పథకం (పిడిపిఎస్) పథకాన్ని అమల్లోకి తెస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పి డి పి ఎస్ పథకంలో రైతు తన పత్తిని ఎక్కడైనా అమ్ముకోవచ్చుని, మద్దతు ధర కంటే తక్కువ ధర వస్తే మిగిలిన డబ్బులు కేంద్రం నేరుగా రైతుల ఖాతాలలో జమ చేస్తారని చెప్పారు. సన్న, చిన్న కారు రైతులు ఎక్కువగా ఉన్న మన దేశంలో పిడిపిఎస్ పథకం పనిచేయదని తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో విఫలం అయిన పి డి పి ఎస్ పథకాన్ని అదిలాబాద్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమల్లోకి తెస్తున్నారని వివరించారు. కార్పొరేట్ల కోసం వ్యవసాయ మార్కెట్ల ప్రైవేటీకరణ, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను మరో రూపంలో అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం నిరంతరం ప్రయత్నం చేస్తుందని అన్నారు. పత్తి కొనుగోలు నుండి ప్రభుత్వం తప్పించుకుంటే వ్యాపారులదే ఇస్తారాజ్యం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వారే నేరుగా పత్తిని విదేశాలకు ఎగుమతి చేసి వేల కోట్లు రూపాయలు సంపాదిస్తారని అన్నారు. ఆరుకాలం కష్టపడి పండించిన రైతులకు పెట్టుబడి కూడా మిగలదని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ ప్రవేశిక నుంచి సోషలిస్టు, సెక్యులర్ ప్రధాన తొలగించాలని ఆర్ఎస్ఎస్ చేసిన ప్రతిపాదనను ప్రజలందరూ తీవ్రంగా ప్రతికటించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి, భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చాలని చేస్తున్న కుట్లను ప్రజలు అర్థం చేసుకొని సోషలిజం, సెక్యులర్జం పదాలు స్వతంత్ర సమరంలో ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను ప్రతిబింబిస్తూ 140 కోట్ల భారతీయుల ఐక్యత, స్ఫూర్తిని నింపుతూ ప్రభుత్వ విధానాలపై ఉద్యమించే విధంగా పోరాటాలను రూపొందించాలని సూచించారు. స్వతంత్ర ఉద్యమంలో ఎలాంటి పాత్ర పోషించని ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో నడుస్తున్న మితవాద, ప్రజా వ్యతిరేక, విచ్ఛిన్నకర రాజకీయాలు చేస్తున్న బిజెపిని ఓడించడమే ప్రధాన ఎజెండగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా చైనాలో 70 శాతం ఉన్న రేర్ ఎర్త్ (మట్టి) ద్వారా 17 రకాల ఖనిజాలు ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను స్తంభింప చేసేంత శక్తి ఈ ఖనిజాలతో తయారైన మ్యాగ్నెట్స్ కు ఉందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా చైనాలో 87% తయారు అవుతున్న వేర్ ఎర్త్ మాగ్నెట్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, రిఫ్రిజిరేటర్స్, లాప్టాప్స్, యుద్ధ విమానాలు, ప్రతి ఎలక్ట్రానిక్ ఉత్పత్తికి అవసరమని తెలిపారు. వీటి సరఫరా లేకపోతే ఆయా వస్తువుల ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం ఉందని అన్నారు. చైనా వస్తువులపై కక్షగతి 145% సుంకాలను ట్రంపు విధించడంతో చైనా మట్టితో తయారైన రేర్ ఎర్త్ మాగ్నెట్ ఎగుమతులపై ఆంక్షలు విధించిందని అన్నారు. ట్రంపు వాణిజ్య యుద్ధం వల్ల యావత్ ప్రపంచ పారిశ్రామిక, ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. చైనాతో ఒప్పందం చేసుకోకుంటే దేశంలో, రాష్ట్రంలో పరిశ్రమలు మూతపడతాయని హెచ్చరించారు. అమెరికా సామ్రాజ్యవాదం చేస్తున్న యుద్ధం మాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నప్పటికీ ట్రంపు విధానాలలో ఏమాత్రం మార్పు రాలేదని అన్నారు. ఇటీవల న్యూయార్క్ లో ట్రంప్ విధానాలకు దేశ ప్రజలు గొప్ప గుణపాఠం చెప్పారని వివరించారు. కులం, మతం, ప్రాంతం పేరుతో రాజకీయాలు చేస్తున్న అవకాశవాద రాజకీయాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు ప్రిన్సిపల్ గా వ్యవహరించగా జిల్లా నాయకులు మెరుగు రమణ, వైరా డివిజన్ నాయకులు తూమ్ సుధాకర్, మండల నాయకులు శీలం వెంకటరెడ్డి, కారుమంచి జయరావు, మాగంటి తిరుమలరావు, బాజోజు రమణ, చిత్తారు లక్ష్మణ్, కిలారు శ్రీనివాసరావు, బోనాల వెంకట్రావమ్మ, జేగ్రీపోతుల పుష్పరాజ్యం, మేడ శారబంధి, గుడిమెట్ల మోహన్ రావు, సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, కొనిదన వెంకటేశ్వరరావు, తుమ్మల జాన్ పాపయ్య, సర్వనేని చిన్న సత్యనారాయణ, మాగంటి సుందరమ్మ, నల్లమల్ల కోటేశ్వరరావు, వెంపటి రాజా, రుద్రాక్షల వెంకటాచారి, కారుమంచి పౌల్, సుధాకర్, బాణాల కృష్ణమాచారి, గరిడేపల్లి సుబ్బారావు, షేక్ మజీద్, బి షేక్ సైనాబి, షేక్ రెహనా, బిలాల్, జానీ మియా, నల్లమోతు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు....

# ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల








వంటలు రుచిగా లేవని చెప్పడంతో మధ్యాహ్న భోజన నిర్వహణ సిబ్బందిపై మండిపడ్డ ఐలయ్య...

**యాదగిరిగుట్ట జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు శనివారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలల్లో ఆయన తనిఖీ చేస్తున్న సందర్భంలో విద్యార్థులు మధ్యాహ్న భోజనంలో వండిన కూర బాగాలేదని ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో ఆయన మధ్యాహ్న భోజన కార్మికులను మందలించారు. ఈ సందర్భంలో మధ్యాహ్న భోజనం ఇంచార్జి ఎవరు అని ఆయన ప్రశ్నించగా అక్కడికి వచ్చిన ఉపాధ్యాయుడిని ఎమ్మెల్యే కూర బాగాలేదని విద్యార్థులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు చెబుతూ పలు ప్రశ్నలు సంధించారు. ఈ సందర్భంగా అధ్యాపకురాలు తీరుపై ఆయన స్పందిస్తూ ఎమ్మెల్యే పైన తురుసుగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని అన్నాను. ఉపాధ్యాయురాలు పై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అక్కడ ఉన్న అధికారులకు సూచించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు వస్తున్నారా, ఎలా బోధిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాఠశాలల్లో పలు సమస్యలు ఉన్నాయని ఉపాధ్యాయలతో కలిసి తెలపగా స్పందించిన ఆయన తన సొంత నిధులతో మరమ్మత్తులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, భాస్కర్ రెడ్డి, పాఠశాల ఆధ్యాపక బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

# మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసు సు అందించిన కార్మికులు



**భువనగిరి జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9న దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు మద్దతుగా శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్, అసోసియేషన్ వేదిక గల అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జులై 9న సార్ పత్రిక సమ్మెకు పిలుపునిచ్చినట్లు చెప్పారు. దశాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాల, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకువచ్చి, అమల చేసేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్టలను తిప్పికొట్టేందుకు కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ (19) 1సి, ఆర్టికల్ 21, 24, 29 డి కి విరుద్ధమైన నాలుగు లేబర్ కోడ్లు అమలు అయితే కార్మిక సంఘాలు, కార్మికుల భవిష్యత్తు తస్నాధకం అయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన కార్మికుల సమితి భేరాల శక్తి నిర్వీర్యం అవుతుందని వివరించారు. కార్మిక హక్కుల కోసం నిర్వహించు తలపెట్టిన సమ్మెలకు సైతం పరిమితులు ఏర్పడతాయని అన్నారు. ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోయి, కార్మిక వర్గం వీర్యం చేసేందుకు చేస్తున్న కుట్రలను కార్మికవర్గం తిప్పి కొట్టాల్సిన ఆవశ్యకతను వివరించారు. మే 24 దేశవ్యాప్త సమ్మెకు దిగేందుకు అన్ని సన్నాహాలు పూర్తి అయిన క్రమంలో ఏప్రిల్ 22న లో జరిగిన ఉగ్రవాదు దాడిలో 26 మంది మరణించగా భారత్ పాకిస్తాన్ పై ప్రతీకార దాడులతో యుద్ధ వాతావరణం నెలకొన్నందున మే 20 సార్వత్రిక సమ్మెను జులై 9న నిర్వహించేందుకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చినట్లు చెప్పారు. కార్మిక చట్టాలు ఉన్న అనేక పరిశ్రమలలో యాజమాన్యాలు అమలు చేయకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గత కార్మిక చట్టాలను మార్చి కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను కట్టు బానిసలుగా తయారు చేసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తను అధికార ప్రస్థానం మొదలైన నాటి నుండి కోరుకుంటున్నాను మండపడ్డారు. 8 గంటల పని విధానం 12 గంటలకు పెంచే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న పరిశ్రమలలో కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కును సైతం కోల్పోతారని చెప్పారు. కార్మిక హక్కుల కోసం జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ గంధమల్ల మాతయ్య, కార్మిక సంఘం నాయకులు ఉదరి రామచందర్, ఆడెపు వెంకటేష్, విజయ్, బట్టు కొండల్, రవి, పొట్ట సునీత, లక్ష్మీనరసమ్మ, తదితరులు పాల్గొన్నారు....

## మార్పు ఆధ్వర్యంలో శాంతినియానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం



**వైరా జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బోనకల్లోని మానసిక దివ్యాంగుల శరణాలయం అయిన శాంతి నిలయానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శనివారం నాడు తల్లాడ మండలం రామానుజారం గ్రామానికి చెందిన పసుపులేటి హరిబాబు శాంతి నిలయాన్ని సందర్శించి దివ్యాంగుల అవసరాల నిమిత్తం ఈ ఆర్థిక సహాయాన్ని చేసినట్లు మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవతా దృక్పథంతో స్వచ్ఛందంగా వచ్చి మానసిక వికలాంగుల పిల్లలకు సహాయం చేసిన హరిబాబుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శాంతి నిలయం దివ్యాంగ చిన్నారులకు చేయూతన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిస్టం బిజిలి, శ్యామల, రోసాలియా, తదితరులు పాల్గొన్నారు....

## జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

కార్మిక వర్గానికి సిఐటియు పట్టణ కన్వీనర్ రామారావు పిలుపు....




**వైరా జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శనివారం నాడు వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బాటిలింగ్ హమాలీ కార్మికులు బాటిలింగ్ డిఎం నారాయణరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ హమాలీ కార్మికులు ఎస్ డబ్ల్యూ సి మేనేజర్ సంధ్య కు సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మికుల పోరాడి సాధించుకున్న 29 కార్మిక కష్టాలను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి, అమలు చేయాలని చేస్తున్న తీవ్ర ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతూ కార్మిక వర్గంపై ముప్పిట దాడి చేసేందుకు బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులతో కుమ్మక్కై కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. వెంటనే లేబర్ కోడ్లను రద్దుచేసి, సమాన పనికి సమాన వేతనం చెల్లించి, అసంఘటిత, కాంట్రాక్ట్, కి వర్కర్ల అందరికీ పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ లాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి అమలు చేయాలని కోరారు. కార్మిక హక్కుల ప్రయోజనాల కోసం జులై 9న నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కార్మిక వర్గాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు మల్లు పట్టయ్య, రవి, సైదులు, కృష్ణ, అప్పారావు, కిరణ్, నాగేశ్వరరావు, మధుకర్, బండ్ల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, రామకృష్ణ, ఆదామ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు....

## క్షతగాత్రులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి



**ఆలేరు జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామానికి చెందిన భేతి ఆంజనేయులు, ఆయిల వినోద్ లు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులోని కొత్తపేటలో గల సాయి సంజీవిని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శనివారం నాడు హాస్పిటల్ కి వెళ్లే క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులని అరిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు....

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేసిన జ్ఞానేందర్



**ఆలేరు జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామానికి చెందిన ఆలేటి స్వరూప ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు భయ్యా జ్ఞానేందర్ ఆధ్వర్యంలో మృతరాలి కుటుంబ సభ్యులకు బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జ్ఞానేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఆదర్శంగా తీసుకొని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల శ్రీను, బొడ్డు మల్లేష్, గడిపే యాదేలి, ముద్దేపాక నరేష్, స్వరూప కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## మందనపల్లి పాల సంఘం చైర్మన్ పదవిని మరోసారి కైవసం చేసుకున్న కాంగ్రెస్



**ఆలేరు జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మదనపల్లి గ్రామంలోని నార్మల్ మదర్ డైరీ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఎన్నికలు శనివారం నాడు జరిగాయి. ఈ ఎన్నికలలో ఖాళీగా ఉన్న రెండు డైరెక్టర్ స్థానాలకు ముగ్గురు పోటీలో ఉండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నోముల నర్సమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరో స్థానానికి ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చీకట్ల వెంకటేష్ 26 ఓట్ల మెజార్టీతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం జరిగిన చైర్మన్ పదవి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన కడకంచి సోములు వరుసగా నాలుగవసారి చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోములు, నరసమ్మ, వెంకటేష్ లు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని పాడి రైతుల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన బొట్ల



**ఆలేరు జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల తన నివాసంలో ప్రమాదానికి గురై కాలు గాయంతో హాస్పిటల్లో చేరి, చికిత్స అనంతరం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డిని శనివారం నాడు ఆలేరు మాజీ జడ్పిటిసి సభ్యులు బొట్ల పరమేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిసి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోని ప్రజా సేవలో పాల్గొనాలని భగవంతుని ప్రార్థించారు....

# ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదింటి ప్రజలకు గొప్ప వరం



**ఆత్మకూర్ ఎం జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా అనేకమంది పేద ప్రజలకు మెరుగైన ఆరోగ్యం పొందుతున్నారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండల కేంద్రానికి చెందిన ఎండి యూసుఫ్ బి అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర వైద్య శిక్ష కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఎఫ్ఆర్ ఎల్ ఓ సి) దరఖాస్తు చేసుకున్నారు. వెంటనే స్పందించిన ఆయన ఐదు లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయించి, శనివారం నాడు ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, దిగువ, మధ్యతరగతి ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా, మానవతా విలువలతో కూడిన పాలన అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ప్రజలు ఎవరు ఆరోగ్య సమస్యల వల్ల అప్పుల బారిన పడకుండా, ఆర్థిక భారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు ఎండి కరీం, ఎండి జమాల్, ఎండి షానూర్, ఎండి గౌస్, లబ్ధిదారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# విధి నిర్వహణలో మృతి చెందిన ఎస్ఐ, కానిస్టేబుల్ కు ఘన నివాళులు



**ఆలమూరు, జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** విధి నిర్వహణలో తెలంగాణలోని కోదాడ పట్టణం వద్ద రహదారిపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆలమూరు ఎస్సై ఎం అశోక్, కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ లకు ఆలమూరులో ఘననివాళులు అర్పించారు. ఆలమూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో ఏ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాపసభలో ఎస్ఐ అశోక్, కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్, బ్లెసన్ జీవన్ సేవలను పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు కొనియాడారు. ఈ సందర్భంగా కొద్దిసేపు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాశీల్దార్ కేజే ప్రకాష్ బాబు, ఆలమూరు సాగునీటి సంఘాల డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామి,నాయకులు ఈదల నల్ల బాబు, ఈదల రాంబాబు,రామాజుల శేషగిరిరావు,నెక్కంటి సూర్య ప్రకాష్ రావు, షరీఫ్, వాసంశెట్టి సాయి, పలు శాఖలు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ కుటుంబసభ్యులను పరామర్శించిన ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్





**ఆలమూరు, జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణలోని కోదాడ పట్టణం వద్ద రహదారి ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ కుటుంబసభ్యులను శనివారం ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్ పరామర్శించారు.జీవన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అధైర్య పడవద్దని,పోలీసుశాఖ అండగా ఉంటుందని జీవన్ కుటుంబసభ్యులకు ఐజి భరోసా ఇచ్చారు.ఐజి ఐపిఎస్ వారి వెంట కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీమోహన్,రావులపాలెం టౌన్,రూరల్ సిఐ లు ఎం.శేఖర్ బాబు,సిహెచ్ విద్యాసాగర్,డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు,వెత్సా నానాజీ,గంధం చంద్రం,ఆలమూరు పోలీసులు ఉన్నారు.

# గండేపల్లి గ్రామంలో పలువురిని పరామర్శించిన మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు



**కాకినాడ జిల్లా గండేపల్లి జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం గండేపల్లి గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు ముందుగా ఇటీవల మరణించిన వీరమల్ల శివయ్య గారి అత్తయ్య కుటుంబాన్ని పరామర్శించి, అనంతరం ఇటీవలే ఆత్మహత్య చేసుకున్న వల్లూరి పద్మ చిన్న కుమార్తె చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి పద్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, గండేపల్లి సీనియర్ కార్యకర్త యడ్ల తాతారావు తల్లి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లంరెడ్డి రామకృష్ణ, వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు,పైల వెంకన్న, చిటికెల కన్నబాబు, భోగిల్లి శ్రీను, నాలం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# పంతం తమ్మి రాజు బాబు కుటుంబాన్ని పరామర్శించిన జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పంతం తమ్మి రాజు బాబు మేనకోడలు అమ్ము ఇటీవలే మరణించడంతో శనివారం తమ్మి రాజబాబు స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ ఈ సందర్భంగా అమ్ము చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించి చిన్న వయసులోనే మరణించిన అమ్ము కు ఆత్మ శాంతి కలగాలని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంతం సత్యనారాయణ, బస్వా చినబాబు, జ్యోతుల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## హెర్నియాతో బాధపడుతున్న కటకం వెంకటరమణకు దాతల సహకారంతో సమకూరిన రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గండేపల్లి మండలం గండేపల్లి గ్రామానికి చెందిన హెర్నియా తో బాధపడుతున్న కటకం వెంకటరమణకు టిడిపి సోషల్ మీడియా సైనికుడు పసుమర్తి సుబ్రహ్మణ్యం స్పందించి సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంతో ఆ పోస్ట్ ను చూసి స్పందించిన దాతలు సహాయంతో రెండు లక్షల రూపాయలు సమకూర్చడంతో గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల పోతుల మోహన్ రావు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా బాధితులు వెంకటరమణకు రెండు లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్లంరెడ్డి రామకృష్ణ, వెలమాటి కాశి, రెడ్డి సుబ్బారావు, చంద్రు బ్రహ్మారాజు, సుంక విల్లి రమేష్,, ఇప్పర్ల సురేష్, దారా కాటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేయకుంటే మరో ఉద్యమం తప్పదు

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ హెచ్చరిక....






**హైదరాబాద్ జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలకు, ఇతర ఆసరా పెన్షన్లను 4 వేలకు, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15వేల రూపాయలను వెంటనే ఇచ్చి, హామీ ఇచ్చిన నాటి నుండి బకాయిలతో సహా చెల్లించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్లు ప్రకటిస్తూ, చట్ట సవరణ ఆర్డినెన్స్ ను ఇవ్వాలని అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో, సంస్థలలో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలలో నాలుగు శాతం ఉద్యోగాలను వికలాంగులకు కేటాయించి, రోస్టర్ సంఖ్యను 10 లోపు సవరించి, ఎస్ ఆర్ డి జీవోను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించి, వికలాంగులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల హక్కుల చట్టం 2016ను సమర్థవంతంగా అమలు చేసేందుకు స్వతంత్ర కమిషన్, రాష్ట్ర సలహా సంఘం, జిల్లా కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల హామీ ప్రకారం అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలో తీవ్ర వైకల్య వ్యక్తులకు పునరావస సదనాలు ఏర్పాటు చేసి, యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతి తరహాలో వికలాంగులకు ప్రత్యేకంగా ఆస్పత్రి, శిక్షణ, ఉత్పత్తి పునరావాస సదనాలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికలాంగుల కోయం సహాయక సంఘాలను అన్ని జిల్లాలలో ఏర్పాటుచేసి, పాత సంఘాలను బలోపేతం చేయాలని అన్నారు. మనోవికాస కేంద్రాలను ప్రతి మండలంలో ఏర్పాటు చేసి, సిబ్బందికి హెచ్ఆర్ పాలసీ వర్తింపచేయాలని కోరారు. వికలాంగుల చట్టం సెక్షన్ 92 ప్రకారం వికలాంగులకు పోలీసు, న్యాయ, విచార సంబంధిత శాఖల నుండి ప్రత్యేక రక్షణ సదుపాయాలు, ఎస్సీ, ఎస్టీల తరహాలో వికలాంగులకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ప్రతి వికలాంగునికి 50 లక్షల విలువ గల ఆరోగ్య భద్రత భీమా కార్డులను ప్రభుత్వం అందించాలని అన్నారు. రాష్ట్రంలో వికలాంగులైన అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు వికలాంగుల పెన్షన్ వర్తింప చేయాలి లేదా ప్రభుత్వ అలవెన్స్ ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. పదోన్నతులలో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ సదుపాయం కల్పించాలని కోరారు. అన్ని ప్రభుత్వ కమీషన్, బోర్డులలో అనుభవమైన వికలాంగులను సభ్యులుగా నియమించాలని డిమాండ్ చేశారు. వికలాంగులైన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మిట్ చేయాలని అన్నారు. జాతీయ అవార్డు గ్రహీతలు, జాతీయ క్రీడాకారులకు ఇతరులతో సమానంగా గౌరవం, పారితోషకాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని గుర్తు చేశారు. వికలాంగుల శాఖ స్వతంత్ర జీవో అమలు చేస్తూ అన్ని జిల్లాలలో పూర్తిస్థాయి అధికారులు నియమించి, సంస్థను బలోపేతం చేస్తూ, ఖాళీ పోస్టులను వెంటనే భక్తి చేసి, అన్ని జిల్లాలలో మూతబడ్డ టిసి, బీసీలను పునరుద్ధరించి, రాష్ట్రవ్యాప్తంగా సంస్థల ఆస్తులను కాపాడాలని కోరారు. వికలాంగుల అన్ని సంక్షేమ పథకాలలో ఆరు లక్షల కనీస ఆదాయపరిమితి పెట్టాలని డిమాండ్ చేశారు. సంధనాలలో ఉన్న వికలాంగులకు ప్రత్యేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగాలని చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అన్ని ప్రభుత్వ ప్రజా భవనాలు, సదేశాలలో వికలాంగుల కోసం ప్రత్యేక రాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు సివిల్ కాంట్రాక్టులలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. దివ్యాంగులైన ఉద్యోగులకు 4 శాతం ప్రమోషన్లు, రిజర్వేషన్లు కల్పించి, ప్రత్యేక అలవెన్స్ 6000 కు పెంచి, వారు కోరుకున్న చోటుకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఇంటి స్థలం కేటాయించి, ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. వికలాంగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు....

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి









**ఆలేరు జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** ఎస్సీ వర్గీకరణ లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం అయిన జులై ఏడున, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా అన్ని వాడలలో ఘనంగా నిర్వహించేందుకు ఎమ్మార్పీఎస్ శ్రేణులు కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బిర్రు మహేందర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగలు పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షా షారాజిపేట గ్రామ ప్రధాన కూడలిలో ఎమ్మార్పీఎస్ నాయకులు, ఏమో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరుకు కిష్టయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మాదిగలు తమ పేరు ప్రక్కన మాదిగ అని రాసి సగర్వంగా చాటి చెప్పుకునే అవకాశం మందకృష్ణ మాదిగ కల్పించారని చెప్పారు. మాదిగ సామాజిక వర్గంతో పాటు ఎండి సామాజిక వర్గాలను చైతన్యవంతం చేయడంలో మంద కృష్ణ మాదిగ చూపిన తెగువా, పోరాట పటిమను అన్ని వర్గాల ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఎమ్మార్పీఎస్ శ్రేణులపై ఉందని గుర్తు చేశారు. జులై 7న జరిగే కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజర విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ పుట్టల క్రిష్టయ్య మాదిగ, నాగరాజు మాదిగ, రామ నరసయ్య మాదిగ, గట్టు రాములు మాదిగ, కంతి దిలీప్ కుమార్ మాదిగ, సాయి మాదిగ, పవన్ మాదిగ, మహేష్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, రవి మాదిగ, పాండు మాదిగ, బాలరాజు మాదిగ, బిక్షపతి మాదిగ, రాము మాదిగ, శ్రీశైలం మాదిగ, దశరథ మాదిగ, కృష్ణ మాదిగ, ప్రకాష్ మాదిగ, రమేష్ మాదిగ, రాజు మాదిగ, కర్ణాకర్ మాదిగ, శ్రీను మాదిగ, గణేష్ మాదిగ, మహేందర్ మాదిగ, మల్లేష్ మాదిగ, సాయిరాం మాదిగ, ప్రశాంత్ మాదిగ, నవీన్ మాదిగ, మహేందర్ మాదిగ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.....

# రాష్ట్రంలోని పొగాకు మొత్తం కొనాలని సీఎం ఆదేశించారు : ప్రత్తిపాటి





**రైతులకు నష్టం లేకుండా చూడాల్సిన బాధ్యత.. అధికారులు, వ్యాపారులదే**

**ప్రభుత్వం ఇప్పటికే పొగాకు రైతులకు రూ.300 కోట్ల వరకు చెల్లించింది**

**చీరాల-పిడుగురాళ్ల హైవే విస్తరణకు భూములిచ్చే రైతులకు నష్టం జరగనివ్వను**



**చిలకలూరిపేట జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వాన్ని కోరిన వెంటనే వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు... జిల్లా అధికార యంత్రాంగం స్పందించి చిలకలూరిపేటలో బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పొగాకు నిల్వల్ని రైతులవద్ద నుంచి పూర్తిగా క్లియర్ చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభించి, రైతులతో మాట్లాడారు. అనంతరం ప్రభుత్వం నుండి సబ్సిడీ తో డ్రోన్ ను లబ్ధిదారులకు అందజేసి, పనితీరును పరిశీలించారు. అనంతరం ప్రత్తిపాటి రైతులు.. వ్యాపారుల్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటికే పొగాకు కొనుగోళ్ల నిధులు రూ.300కోట్లవరకు విడుదల చేసిందన్నారు. రైతులు వచ్చే ఏడాది పొగాకు సాగు చేపట్టకూడదని, కంపెనీలు కొనుగోలు చేయకుండా గతేడాది మోసించినందున ఇకపై రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. పొగాకు కేంద్రాలకు తీసుకొచ్చే బేళ్లను ఏ గ్రేడ్ కు ఆ గ్రేడ్ వర్గీకరించి రైతులు జాగ్రత్తగా తీసుకురావాలని, అప్పుడే మంచి ధర లభిస్తుందని ప్రత్తిపాటి సూచించారు. గ్రేడ్ లుగా వర్గీకరించకుండా అంతా కలిపి తీసుకొచ్చి.. మరలా యావరేజ్ ధర లభించిందని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తే ఉపయోగం లేదన్నారు. క్వాలిటీని బట్టి కిలో రూ.90.. రూ.120కి కొనాలని ఇప్పటికే అధికారులు, వ్యాపారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని ప్రత్తిపాటి తెలిపారు. చిలకలూరిపేట సహా మొత్తం మూడు మండలాల పరిధిలో 99వేల క్వింటాళ్ల పొగాకు ఉందని, రైతులవద్ద ఉన్న మొత్తం పంటను మార్క్ ఫెడ్ ద్వారా అధికారులు పూర్తిగా కొనాలని ప్రత్తిపాటి సూచించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు రైతులకు న్యాయం చేయాలనే తపన ఉందని, రెండో కొనుగోలు కేంద్రాన్ని చిలకలూరిపేటలో ఏర్పాటు చేయాలని చెప్పిన వెంటనే ఆచరణలో పెట్టారని ఎమ్మెల్యే ప్రశంసించారు.

**రోడ్డు నిర్మాణానికి భూములిచ్చే రైతులు నష్టపోవడానికి వీల్లేదు...**

జాతీయ.. రాష్ట్రరహదారుల నిర్మాణం..విస్తరణకు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు భూములు.. భవనాలు ఇచ్చే రైతులు, యజమానులు ఎవరూ నష్టపోవడానికి వీల్లేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. చీరాల-పిడుగురాళ్ల హైవే విస్తరణకు భూములిచ్చే రైతులకు కూడా గతంలో బైపాస్ నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు ఇచ్చినట్టే పరిహారం అందించాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. గంగన్నపాలెం, పసుమర్రు రైతులకు కలెక్టర్ తప్పకుండా న్యాయం చేస్తారని, అవసరమైతే ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు కచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని ప్రత్తిపాటి తెలిపారు.

**ఎమ్మెల్యేకు రైతు సమస్యలపై మంచి అవగాహన ఉంది : కలెక్టర్ అరుణ్ బాబు**

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రైతుల్ని ఆదుకోవాలన్న సదుద్దేశంతో చిలకలూరిపేటలో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ప్రత్యేకశ్రద్ధ తీసుకున్నారని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటికి రైతుల సమస్యలపై మంచి అవగాహన ఉందన్నారు. రైతుల కు నష్టంలేకుండా వ్యాపారులు పొగాకు కొనాలని, రైతాంగంకూడా నాణ్యత ప్రమాణాలకు తగినట్టుగా బేళ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. తేమశాతం కూడా 20శాతం కంటే ఎక్కువగా లేకుండా చూడాలన్నారు. వ్యాపారులు కూడా సహృదయంతో రైతులకు నష్టం లేకుండా మంచి ధర ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జీ.డీ.సీ.ఎం.ఎస్ ఛైర్మన్ హరిబాబు నాయుడు, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కూటమినేతలు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, వీర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, అంబటి సాంబాబు, మద్దుమలా రవి, అగ్రికల్చర్ అధికారులు, మార్క్ ఫెడ్ అదికారులు, కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాదేవిపేటలో గంజాయి కేసులో పరారీలో ఉన్న ముద్దాయి అరెస్ట్



**గొలుగొండ జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం, కేడీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గత నాలుగున్నర సంవత్సరాలుగా పరారీలో ఉన్న గంజాయి కేసు ముద్దాయి ఓ. విగ్నేష్ను పోలీసులు అరెస్ట్ చేశారు. తమిళనాడు రాష్ట్రం, మదురైకు చెందిన ఈ ముద్దాయిని శనివారం కేడీపేట సబ్-ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) వై. తారకేశ్వరరావు బృందం అదుపులోకి తీసుకుంది. అనంతరం సదరు ముద్దాయిని రిమాండ్ కోసం కోర్టులో హాజరు పరిచామని ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు. అలాగే ఈ అరెస్ట్తో గంజాయి స్మగ్లింగ్కు సంబంధించిన కీలక కేసులో పురోగతి సాధించినట్లు ఆయన తెలిపారు. ముద్దాయిపై తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలియజేశారు.

# విద్య ప్రమాణాలు పెంచడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం



టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్..

**శంఖవరం జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** విద్యా ప్రమాణాలు పెంచడమేకూటమి ప్రభుత్వం లక్ష్యమని ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్ అన్నారు, మహనీయుడు, ఆదర్శప్రాయుడు మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి విద్యార్థి విద్యాభ్యాసంలో అగ్రస్థానంలో నిలవాలని అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు మండల కేంద్రం శంఖవరంలోని ఏపి మోడల్ స్కూల్ లో పర్వత సురేష్ చేతుల మీదుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి ప్రతి రంగాన్ని వ్యవస్థలను పునర్నిర్మాణం చేస్తూ, అభివృద్ధి సంక్షేమమే తమ ఎజెండాగా పని చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో పరిపాలన చేసే వ్యక్తులు మారినా.. వ్యవస్థలు మారకూడదనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తుందన్నారు. ముఖ్యంగా విద్యావ్యవస్థ బలోపేతం చేయడం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన, డిజిటల్ తరగతులు, నైపుణ్య శిక్షణ తరగతులను కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. శంఖవరంలోని ప్రభుత్వ పాఠశాలలను ప్రత్యేక దృష్టి సాధించి అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే సత్యప్రభ హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో జనసేన నేత, జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యుడు మేకల కృష్ణ, ఉప సర్పంచ్ చింతనీడి కుమార్, టిడిపి నేతలు బొౖరా వాసు, పలపు చామవరం సర్పంచ్ నందమూరి రాజా, జట్లా శ్రీను, రౌతు శ్రీను, బొౖరా లచ్చబాబు, కనిగిరి బాబ్జి, ప్రిన్సిపాల్ వీరాజు, హెచ్ఎం కుౖరే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూముల్లో నిర్వహిస్తున్న అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకున్న జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు









**చిలకలూరిపేట జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** జనసేన కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నా ప్రజాహితం కోసం అధికారులు చేసే తప్పులను ప్రశ్నిస్తామని,అక్రమాలను అడ్డుకుంటామని జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు.జనసేన నేతలతో కలసి ఆయన యడ్లపాడు మండలం చంగిస్ ఖాన్ పేట పంచాయతీ పరిధిలోని అసైన్డ్ భూముల్లో నిర్వహిస్తున్న అక్రమ మట్టి తవ్వకాలను శనివారం అడ్డుకున్నారు.ఘటనా స్థలంలో మట్టి తరలిస్తున్న టిప్పర్ డ్రైవర్లను మట్టిని ఎక్కడికి తరలిస్తున్నారో ప్రశ్నించగా తమకు తెలియదని చెప్పారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ అక్రమ మట్టి తవ్వకాలపై స్థానికుల ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించినట్లు చెప్పారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు జరుపుతున్న పరిసరాలు తమను చూసి అక్రమార్కులు తవ్వకాలు నిలిపివేసినట్లు చెప్పారు.అసైన్డ్, అటవీ భూములు ఎకరాల విస్తీర్ణంలో చెరువులు గా మారాయన్నారు. ఓ పక్క కూటమి ప్రభుత్వం స్థానికంగా ఉన్న కొండవీడును పర్యాటకంగా అభివృద్ధి చేస్తుంటే.. మైనింగ్ మాఫిమా అక్కడి పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నారని విమర్శించారు.ఘటనపై యడ్లపాడు తహసీల్దార్ విజయశ్రీకు ఫోన్లో సమాచారం అందించగా తాను 10 నిమిషాల్లో ఘటనా స్థలానికి వస్తానని, మట్టి తరలిస్తున్న టిప్పర్ల తాళాలను స్వాధీనం చేసుకోమని చెప్పారని,గత వైకాపా ప్రభుత్వ దుర్మార్గపు పాలన వాసనలు ప్రభుత్వం మారినా ఇంకా పోలేదన్నారు.అధికారులు ప్రజల కోసం పని చేయాలే తప్ప అక్రమార్కుల కోసం కాదన్నారు.అక్రమాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్కు ఫిర్యాదు చేస్తామన్నారు.అనంతరం టిప్పర్ల డ్రైవర్ల నుంచి స్వాధీనం చేసుకున్న తాళాలను స్థానిక వీఆర్వోకు అప్పగించారు. కార్యక్రమంలో జనసేన చిలకలూరిపేట ఇంఛార్జి తోట రాజారమేష్ జనసేన నేతలు షేక్ సుబానీ,రామారావు, హనుమంతరావు,పఠాన్ ఖాదర్బాషా, జ్యోతి, బాలు,శరత్, లీలా కిషోర్, షేక్ మునీర్ హసన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ధీమిమన తెలుగు బిడ్డ పి.వి.



**చిలకలూరిపేట జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** మేధస్సు, జ్ఞానం, పరిపాలనా దక్షత, బహుభాషా కోవిదత్వంతో రాజకీయ రంగంలో తాను అలంకరించిన ప్రతి పదవికి వీవీ తెచ్చిన ఘనుడు మన తెలుగు బిడ్డ పివి అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు. భారతదేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి కార్యక్రమాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జాస్తినాగాంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం సందర్భంగా తొలుత పివి చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎర్రగళ్ల రవి రెడ్డెం నర్సిరెడ్డి బ్రాహ్మణ సంఘం యువ నాయకులు రామచంద్రుల విక్రమాదిత్య పూలమాలలు వేసి ఘనంగా జయంతి జేజేలు పలికారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నియోజకవర్గ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతిపక్షాల అసమర్థ పాలన కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన దేశ ఆర్థిక నావకు తాను దిక్సూచిగా నిలిచి విజయ తీరాలకు చేర్చిన ఘనుడు పీవీ నరసింహారావు అని అన్నారు ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ప్రైవేటు రంగాలు రెండింటిని పరుగులు పెట్టించడం ద్వారా దేశ ఆర్థిక స్థితిని దుస్థితి నుండి ఉన్నత స్థితికి చేర్చిన దిక్సూచి పీవీ నరసింహారావు అని అన్నారు నేడు ప్రపంచంలో అగ్రరాజ్యాలుగా సంపన్న దేశాలుగా పిలువబడిన దేశాలు కూడా ఆర్థిక మంత్రి సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ భారతదేశం నేడు ఆర్థికంగా సుస్థిరంగా ఉన్నదంటే కారణం పీవీ నరసింహారావేనని వేనోళ్ళ కొనియాడారు ముఖ్యమంత్రిగా భూసంస్కరణలు ప్రవేశపెట్టి రాష్ట్రములో నవ శకానికి శ్రీకారం చుట్టిన పీవీ నూతన ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టి దేశ ఆర్థిక రంగ చరిత్రలో సువర్ణాక్షర లిఖిత స్థానాన్ని సంపాదించారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ విభాగం కార్యదర్శి షేక్ నస్రుద్దీన్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవానీ వెంకటేష్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాటూరి కోటేశ్వరరావు గుంటూరు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జాస్తి నాగాంజనేయులు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎరగళ్ల రవి, రెడ్డెం నర్సిరెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె పోగు రాజు కోవూరు రాజా ఉప్పాల బాబు పెదలంక వెంకటేశ్వర్లు ఎప్పాల అంజిరెడ్డి పుల్లగూర పరదేశి .టి ఎలిజబెత్ రాణి టి వెంకట్రావు టి చంద్రశేఖర రెడ్డి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ మోడీ, బిజెపి కుట్ర అని మాల మహానాడు

# రాక్స్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు



శనివారం కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఆర్ఎస్ రత్నాకర్ మీడియా సమావేశం నిర్వహించారు.

సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో రత్నకర్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో ముగ్గురికి బెనిఫిట్ జరుగుతుందన్నారు.

**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ లిస్టులో 59 కులాలు, దేశవ్యాప్తంగా 1108 కులాలు ఉన్నాయన్నారు. అయితే వందలో రిజర్వేషన్ వల్ల ముగ్గురికే బెనిఫిట్ కలుగుతుందన్నారు. ఈ మూడు సీట్లను తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు,రేవంత్ రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో 59 కులాలకు ఎలా పంచుతారు అని రత్నాకర్ ప్రశ్నించారు. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా సమంగా ఈ మూడు సీట్లను పంచుతారో తెలపాలన్నారు. ఇదే ఎస్సీ వర్గీకరణ అంటే అని వివరించారు. దళితులు రాజ్యాధికారం వైపు కన్నెత్తి చూడకుండా, రిజర్వేషన్ పేరుతో పడేసిన ఎంగిలి మెతుకుల కోసం, నిరంతరం కొట్టుకు చచ్చే విధంగా దళితుల ఐక్యతను దెబ్బతీసి,రాజకీయం చేయడమే వారి లక్ష్యం అన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వారు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తరుపైకి తీసుకువచ్చారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని వర్గాలు రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి ఎస్సీ వర్గీకరణ ముసుగులో తొక్కేస్తా ఉన్నాయన్నారు. ఎస్సీ నాయకులు ఎవరూ కూడా, రాజకీయ పార్టీలకు తొత్తులుగా మారిపోయారన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పార్టీలు మాల జాతిని తొక్కేస్తా ఉన్న, ఎవరూ కనీసం నోరు మెదపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో జరిగినటువంటి ఎస్సీ వర్గీకరణ టెంపరరీ మాత్రమే అన్నారు. ఈ వర్గీకరణ తీర్పుని,చట్టాన్ని వెనక్కి తీసుకునే అంతవరకు ప్రజాస్వామ్యత పోరాటం నిరంతరం కొనసాగుద్దన్నారు. మాల సోదరులంతా ఇకనైనా కళ్ళు తెరిచి బయటకొచ్చి శాంతియుత పోరాటం చేసి మన ఐక్యతను చాటాలన్నారు. లేకపోతే మాల జాతి చరిత్రలో కలిసిపోయే ప్రమాదం ఉందని ఈ సందర్భంగా హెచ్చరిస్తూ ఉన్నామన్నారు.. ఈ కార్యక్రమంలో కొప్పుల ప్రేమ్ బాబు, నెల్లి సూరిబాబు,కనికెళ్ళ నాని,కూసి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# సామర్లకోటలో ముద్రగడ పర్యటన

గంగిరెడ్డి బలరామ్మూర్తి ని పరామర్శించిన మాజీ మంత్రి ముద్రగడ



**జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** పెద్దాపురం సబ్ డివిజన్ క్రైమ్ ఏ ఎస్ ఐ గంగిరెడ్డి బలరామ్మూర్తి ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడడంతో బలరామ్మూర్తి ను మాజీమంత్రి పిఎసి కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం పరామర్శించారు బలరాం మూర్తి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్థించారు బలరామ్మూర్తి మా కుటుంబానికి మంచి ఆప్తుడని బలరాం త్వరగా కోలుకొని సేవలు అందించాలని కోరారు

# మంతెన వారి పాలెం గ్రామంలో నట్టల నివారణ మందు, దాణా పంపిణీ



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** పిట్టలవాణిపాలెం మండలంలోని మంతెనవారి పాలెం గ్రామంలో శనివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందు దాణా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు లక్కంరాజు వెంకటపతి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం లో నాలుగు సార్లు జీవాలకు నట్టల నివారణ ముందుకు శ్రీకారం చుట్టింది అన్నారు.ఈ మందు వల్ల జీవాలలో పెరుగుదల బాగుంటుంది అని, పునరుత్పత్తి సమస్యలను తగ్గించ వచ్చు అన్నారు.పాడి రైతులకు దానా50 శాతం సబ్సిడీ తో కేవలం555రూపాయలకు మాత్రమే అందించటం ఒక శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కాటూరి తిరుమల తేజ,సిబ్బంది పాల్గొన్నారు..

# అన్నవరం గ్రామంలో మురళిరాజు పర్యటన

భాస్కరరావు ని పలకరించిన మురళిరాజు




శంఖవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన కోగురి భాస్కరరావు ఇటీవల లివర్ ప్రాబ్లంతో బాధపడుతున్నారని తెలిసి వారిని పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుకుని 5000 రూపాయలు ఆర్థిక సాయం అందచేసి భాస్కరరావు కి ధైర్యం చెప్పి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో అన్నవరం ఎంపిటిసి దడాల సతీష్ వైస్సార్సీపీసీపీ సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు తాటిపాక కృష్ణ గోపాలపట్నం మాజీ సర్పంచ్ కటకం ఈశ్వరరావు పలివెల కొండలరావు ఎంపీటీసీ కొండి సతీష్ గంపల సత్తిబాబు వెలిశెట్టి శ్రీను అభిరుచి శ్రీను పెద్దింటి లక్ష్మణ్ సిరపరపు ఏసుబాబు కొల్లు గణేష్ పెండ్యాల నారాయణ పెద్దిరెడ్డి హరిబాబు కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు పోకనాటి వెంకటేశ్వరరావు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాద భరితంగా కామరాజర్ చిల్డ్రన్స్ పార్క్ పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందించని ప్రజా పనులశాఖ అధికారులు.




**యానం జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** యానం నియోజకవర్గం పశువుల ఆసుపత్రి సమీపంలో ఉన్న చిన్నపిల్లలు ఆడుకోవడం కోసం ప్రజాపనుల శాఖ ద్వారా సుమారు 50 లక్షల రూపాయలతో నిర్మించిన కామరాజర్ చిల్డ్రన్స్ పార్క్ ప్రమాద భరితంగా ఉన్న వైనం.. ఈపార్క్ లో ఉన్న జారుడుబల్ల పై పిల్లలు జారాలంటే మెట్లపైనుండి ఎక్కి జారుడు బల్లనుండి పిల్లలు జారుతూ కిందకు వస్తారు.కానీ మెట్లపైఉన్న వెదురు గెడలా పోలివున్న కట్టడం సిమ్మెంటు రాలిపోయి దానినుండి ఇనుపరాడ్డు బయటికి రావడం వల్ల చిన్నపిల్లలకు ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందోనని పిల్లల తల్లిదండ్రులు ప్రజాపనుల శాఖ అధికారులపై ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే విద్యుత్ పోల్ నుండి కరెంటువైరు బయటికి రావడం జరిగిందని,పిల్లలు ఆడుకుంటూ ఆవిద్యుత్ వైరును పట్టుకుంటారేమోనని భయభ్రాంతుకు గురవుతున్నామని,పార్కులో శుభ్రత లేదని,ప్రజాపనుల శాఖ కార్యాలయంలో సుమారు 250 మంది వర్కర్లు ఉన్నా ఎప్పుడు ఈ పార్కు అపరిశుభ్రంగానే ఉంటుందని,అలా ఉండడంవల్ల పాములు చేరేఅవకాశం ఉన్నదని, పార్కులో త్రాగునీరు మరియు మరుగుదొడ్లు ఉండాలని అవికూడా లేకుండా అధికారులు చిల్డ్రన్స్ పార్క్ ఎలా కట్టారని,నాణ్యత లేకుండా పార్కులు కడుతూ,పార్కులు కట్టే సమయంలో ఇంజనీర్ల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ పార్కులో కట్టడాలు శిథిలావ్యవస్థలో ఉన్నాయని,వాపోయిన తల్లిదండ్రులు..ఇకనైనా ఈ పార్కును పిల్లలకు ప్రమాద భరితముగా కాకుండా పిల్లలు ఆడుకునే విధంగా, పరిశుభ్రంగా ఉండేలా పిల్లలకు అందుబాటులోకి తేవాలని ఈ సందర్భంగా పలువురు తెలిపారు.

## డ్రగ్స్ స్మగ్లర్లను అరెస్టు చేసిన

# రూరల్ సీఐ బి సుబ్బా నాయుడు



**చిలకలూరిపేట జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** బెంగుళూరు నుండి గుంటూరుకు అక్రమంగా డ్రగ్స్ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను చిలకలూరిపేట రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు నేడు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 25 గ్రాముల డ్రగ్స్ను స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ అయిన నిందితులు ఇరువురు గుంటూరు నగరం లోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు వారిలో చల్లా గోపి ది బ్రాడీపేట కాగా మరో నిందితుడు, షేక్ ఫారుక్ సంగడి గుంట చెక్కల బజార్ కు చెందిన వారిగా గుర్తించారు.నిందితులను అరెస్ట్ చేసిన అనంతరం, వారిని రిమాండ్కు పంపినట్లు చిలకలూరిపేట రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# అంగన్వాడీలు సమన్వయం పాటించాలి

ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీ గౌరీ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతూరు మండల కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీ గౌరీ పర్యటించి అంగన్వాడీలు సమన్వయం పాటించాలని అన్నారు సెక్టర్ పరిధిలోగల అంగన్వాడీలతో సమావేశమయ్యారు మెనూ సక్రమంగా అమలు చేయాలన్నారు గర్భిణీలు బాలింతలు కు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం ప్రాముఖ్యతలపై అవగాహన కల్పించాలని తెలిపారు ఈ సమావేశంలో సూపర్వైజర్ ఏ విజయలక్ష్మి అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ పాల్గొన్నారు

# అసిస్టు సౌజన్యంతో పదో వార్డులో నూతన బోరు పంపు ఏర్పాటు.వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి



**చిలకలూరిపేట జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు అసిస్టు సౌజన్యంతో పట్టణంలో 10 వ వార్డు పరిధిలోని బెల్జియం కంపెనీ ప్రక్కన ఉన్న ప్రజలకి నీరు అందించే లక్ష్యంగా బోర్ వెయ్యడం జరిగిందనీ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్దుల్ మజీద్ .షేక్ కరిముల్లా. మహ్మద్ రఫీ. షేక్ దరియవలి ,తాజు.బాజీ తదితరులు పాల్గొన్నారు

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులుగా పెంకె రాజు నియామకం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మాధవనగరం గ్రామపంచాయతీకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విభాగాల నియామకం కొరకు పరిశీలకులుగా సాగిన లక్ష్మణ్ మూర్తిని నియమించినందున ఆయన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధ బత్తుల రమణ సోమల చింతల్లి ఆధ్వర్యంలో నియామక పత్రములు అందజేయడం జరిగింది మహిళా విభాగం అధ్యక్షురాలుగా కునిశెట్టి జ్యోతిని రైతు విభాగం అధ్యక్షులుగా కేసిరెడ్డి రాజుని నియమించడం జరిగింది రాజన్న బాబురావు మజ్జి రామకృష్ణ కోమర్తి సుబ్బారావు కూలిసెట్టి సూరిబాబు బంగారు రాజు జాలెం అర్జున రెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు

# గురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగులకు పరికరాల పంపిణీ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల వెన్నెల పాలెం గ్రామానికి చెందిన కొరిప్రోలు పోతురాజు గత సంవత్సరం క్రితం అనారోగ్య కారణం వల్ల కుడికాలు పూర్తిగా పాడైపోయినందున కుడికాలు తీయడం జరిగింది ఆయనకు గురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జగదీష్ బాబు భారతీయ జనతా పార్టీ విశాఖ మెడికల్ సెల్ కన్వీనర్ రవికుమార్ ఆదేశాల మేరకు హార్ట్ ఫిస్టిసియల్ లెగ్ లెగ్ మరియు వాకర్ శనివారం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుంత సత్యనారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

అఖండ భూమి

ఆదివారం 29-06-2025

## జిల్లా పాస్టర్స్ కమిటీ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక








**అమలాపురం జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. మన్నా జూబ్లీ చర్చ్ అమలాపురంలో ఈ సమావేశం జరిగింది జిల్లాలో ఉన్న 19 మండలాలు కమిటీలు, ప్రెసిడెంట్స్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులు రెవ.కార్ల్ దేవిడ్ కొమానపల్లి, ఉపాధ్యక్షులురెవ.విక్టర్ నందా, రెవ. యు.వి.భాస్కర రావు, రెవ.ఎర్నెస్ట్ తాతపూడి, జనరల్ సెక్రెటరీ పాస్టర్ ముంగి యెహోషువ జాయింట్ సెక్రెటరీ రెవ. అబ్రహం ఫిన్ని, ట్రెజరర్ రెవ.ఇమ్మానుయేలులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా యూ.పి.ఎఫ్ అధ్యక్షులు కార్ల్ దేవిడ్ కొమానపల్లి మాట్లాడుతూ దైవ సేవకులు అందరూ ఐక్యతతో కలిసి సహవాసముగా ఉండాలని ప్రజలకు సేవ చేయు వారిగా దేశము, రాష్ట్రములు, జిల్లాలు, మండలాలు కొరకు మరియు పరిపాలించుచున్న నాయకులు పాలకులు కొరకు ప్రార్థన చేయాలని తెలియజేశారు.

## కర్తవ్య నిర్వహణలో పోలీసుల మృతి బాధాకరం

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు జగ్గిరెడ్డి సంతాపం.





**ఆలమూరు,జూన్ 28(అఖండ భూమి న్యూస్):** కర్తవ్య నిర్వహణలో వెళుతూ కారు ప్రమాదంలో పోలీసులు మృతి చెందడం చాలా బాధాకరమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి వ్యాఖ్యానించారు. మండల కేంద్రమైన ఆలమూరులో కానిస్టేబుల్ ఎస్.బ్లెస్సన్ జీవన్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి శనివారం పరామర్శించారు. కుటుంబసభ్యులైన తల్లి హెప్సిబా, సోదరుడు ప్రిన్స్ ఆదిత్య, అలెక్స్‌లకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధైర్యపడవద్దని అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం బ్లెస్సన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి కొద్దిసేపు మౌనం పాటించారు. అలాగే నరసాపురంలోని రుస్తుంబాదాలో మృతుడు ఎస్సై ఎం.అశోక్ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎస్సై అశోక్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సర్పంచ్ నేలపూడి లావణ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రావాడ సత్తిబాబు, వైస్ ఎంపీపీ వాసంశెటి దుర్గా భవానీ, జొన్నాడ ఉప సర్పంచ్ నాంద్ర నాగమోహన్‌రెడ్డి, షేక్ షరీఫ్, నాతి కుమార్ రాజా, వాసంశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

## పప్పు శెట్టిపాలెం గ్రామ సమీపంలో బైక్ ప్రమాదం: ఒకరు మృతి



**గొలుగొండ జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ సమీపంలోని పప్పుశెట్టి పాలెం గ్రామంలో శనివారం జరిగిన బైక్ ప్రమాదంలో కాకినాడ జిల్లా,పెద్దాపురం తాలూకా చెందిన షేక్ జాన్ బాషా అనే వ్యక్తి మృతి చెందాడు. ప్రస్తుతం నర్సీపట్నం అయ్యన్న కాలనీలో నివాసం ఉంటున్న ఆయన శనివారం ఉదయం కేడిపేట నుండి నర్సీపట్నం వైపు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా, వాహనం అదుపు తప్పి పడిపోయాడు.ఈ ప్రమాదంలో షేక్ జాన్ భాషా తలకు తీవ్ర గాయమైంది. దీంతో నర్సీపట్నం ఏరియా హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. గొలుగొండ పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి,శవానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా గొలుగొండ ఎస్సై పి.రామారావు మాట్లాడుతూ ప్రజలకు ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ట్రాఫిక్ నియమాలు పాటించాలని,సరైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ సూచనలు పాటించడం ద్వారా ఇటువంటి ప్రమాదాలను నివారించవచ్చని ఆయన తెలిపారు.అలాగే శుక్రవారం,శనివారం రెండు వేర్వేరు ప్రమాదాలు కూడా హెల్మెట్ లేకపోవడం వల్ల ఇద్దరు వ్యక్తులు మరణించారని తెలిపారు.

## ఘనంగా విశ్వకర్మ కౌలే జగన్నాథం జన్మదిన వేడుకలు

అఖిల భారతీయ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ చారి ఆధ్వర్యంలో..

పండ్లు, బిస్కెట్లు పంపిణీ..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరామ మహిపాల్ చారి ఆధ్వర్యంలో శనివారం కౌలే జగన్నాథం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆర్మూర్ పట్టణంలోని తపస్వి స్వచ్ఛంద సేవా సంస్థ పిల్లలకు, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. అనంతరం మహిపాల్ చారి మాట్లాడుతూ విశ్వకర్మ కుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు కౌలే జగన్నాథం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, విశ్వకర్మ కుల అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో వేల్పూర్ మండల అధ్యక్షుడు నూనె గంగాధర్, ప్రశాంత్, నరసయ్య, రవి, నితీష్, రవితేజ తదితరులు ఉన్నారు.

## విజయమే మా లక్ష్యం అంటూ బాబా పూర్ క్రీడాకారులు




**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** సీఎం క్రికెట్ కప్ ముంగిపు కార్యక్రమంలో పాల్గొన్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈరోజు భీంగల్ మండల కేంద్రంలో %జవీ% క్రికెట్ కప్ ముంగింపు కార్యక్రమం జరిగింది విజేత అయినా బాబాపూర్, విజయం సాధించిన జట్టుకి కప్పు అందజేయడం జరిగింది కెప్టెన్ రషీద్ నవీద్ పహద్ మిస్బా రియాజ్ ముజ్జు వినోద్ ఉదయ్ సాయి విజయం సాధించారు నవీద్ మాట్లాడుతూ అందరం కృషితోనే ఈ విజయం సాధించామని చెప్పారు జిల్లాస్థాయిలో ఆడాలని కోరిక ఉందని ఆయన మాటల్లో చెప్పారు రన్నరప్ భీంగల్ జట్లకు బహుమతులను అందించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని పట్టుదలతో గెలుపు కోసం ప్రయత్నించాలని ఆయన అన్నారు. యువకులు క్రీడలను నిత్యకృత్యం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ చైర్మన్ కన్నే సురేందర్ ప్రేమలత భీమ్గల్ మండల్ అధ్యక్షుడు బొద్ర స్వామి భీమ్గల్ పట్టణ అధ్యక్షుడు జై జై నరసయ్య ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావు వాకా మహేష్ భూషణ్ నాయకులు యువకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# భూభారతి చట్టంను గ్రామంలో రైతులకు అనుకులాంగ అమలు చేయాలి

పెంచిన బస్ చార్జీలు,ఇతర అన్ని రకాల నిత్యవసర అధిక ధరలను నియంత్రించాలి

బెల్లంపల్లి ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన ఎంసిపిఐ(యూ) పార్టీ నాయకులు




**బెల్లంపల్లి జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో శనివారం ఎంసిపిఐ(యూ)పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగ బెల్లంపల్లిలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో ఎంసిపిఐ(యూ)పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసలేటి వెంకటేష్, మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రజలు నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించినారని, ఏడవ గ్యారంటీ ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణను విశ్వసించారని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఒకటి,రెండు హామీలు తప్ప మిగిలిన ఎన్నికల హామీలకు బడ్జెట్ లేదని,ఈ సంవత్సరం ఆరు నెలల కాలం గడిపినారు ప్రజాస్వామిక హక్కులపై గత పాలకులులే నిర్బంధాలు తీవ్రమయ్యాయని,గత పాలకులను ఓడించి మిమ్ములను గద్దెనెక్కించితే పరిపాలనను ప్రజా అనుకూలంగా చేయడంలో వైఫల్యం చెందినారని రాష్ట్రంలో విద్య,వైద్యం దోపిడీ విచ్చలవిడిగా పెరిగిందని సీజన్ వ్యాధులు విజరుంపన జరుగుతున్న గ్రామంలో హెల్త్ క్యాంపులు లేవని, రాష్ట్రంలో ఇప్పటికీ వందలాది గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని,జాతీయ రహదారుల మినహా మిగిలిన రహదారులు(రోడ్లు)పై ప్రయాణం చేయాలంటే ప్రజలకు చుక్కలు కనిపిస్తున్నాయని,రాష్ట్రంలో ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియా తమ గుప్పెట్లోకి తీసుకొని వ్యాపారం చేస్తున్న అధికారులు నిరోధించడం లేదని, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కార్యకలాపాలు,ఇతర అవసరాలకు ప్రభుత్వ భూములు లేకుండా చేసే పరిస్థితి ఉన్నదని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇల్లు ఇవ్వటం లేదని, పేద ప్రజలకు అందడం లేదని,రాజకీయ నాయకుల జోక్యం వలన అసలైన అలబ్ధిదారులు మోసపోతున్నారని, వయస్సు పైబడిన వృద్ధులకు, వితంతువులకు,వికలాంగులకు ప్రభుత్వం చేయూత పింఛన్లు,మీరు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని,కానీ బస్ చార్జీలు,రైలు చార్జీలు,నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినాయి అని,ఈ పరిస్థితులలో పేద మధ్యతరగతి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంసిపిఐ(యూ) మండల కమిటీ తరపున కోరుతున్నాం. తమరు మా యందు దయవుంచి ఈ క్రింద పేర్కొనబడిన డిమాండ్స్ ను తక్షణమే పరిష్కరించాలని ఎంసిపిఐ(యూ)పార్టీ మండల కమిటీ తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నమన్నారు.

**డిమాండ్స్**

1,ఎన్నికల్లో ఇచ్చిన ఆర్ గ్యారంటీలలో భాగం అయిన చేయూత పెన్షన్,ఆటో కార్మికులకు హామీ ఇచ్చిన నెలకు 12 వేల రూపాయలు,వ్యవసాయ కార్మిక సంక్షేమం కోసం సంవత్సరమునకు ఇస్తానన్న రూపాయలు 15000 రూపాయలు,కౌలు రైతులకు ఇచ్చిన హామీ మహిళలకు నెలకు 2500 హామీ తక్షణమే అమలు చేయాలని,తెలంగాణ ఉద్యమకారులకు,కళాకారులకు ఇంటి స్థలం,నెలకు 25 వేల రూపాయల హామీని,జర్నలిస్టులకు ఇంటి స్థలం హామీలకు తక్షణమే అమలు చేయాలి.

2,భూభారతి చట్టంలో గ్రామంలో రైతులకు అనుకూలంగా ఎలాంటి లొసుగులు లేకుండా అమలు చేయాలి.

3,పెంచిన బస్సు చార్జీలు ఇతర అన్ని రకాల నిత్యావసర అధిక ధరలను నియంత్రించాలి.

4,అన్ని గ్రామాలకు పక్కా రోడ్లను నిర్మించి బస్సు సౌకర్యం కల్పించాలి

5, పేద ప్రజలు వేసుకున్న గుడిసెల ఇళ్ల స్థలాలకు పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి.

6,ప్రభుత్వ భూములు పరిరక్షణకు కఠినంగా చర్యలు తీసుకోవాలని, రియల్ ఎస్టేట్ మాఫియా భారీ నుంచి ప్రభుత్వ భూములు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి.

7,సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి.

8,విద్య,వైద్య రంగాలను ప్రైవేట్ రంగం నుండి తొలగించి ప్రభుత్వ రంగంలోకి తీసుకొని రావాలి.

9,ప్రజల కనీస ప్రజాస్వామిక హక్కు అయినా నిరసన హక్కుకు గ్యారెంటీ ఇచ్చి ఈ ప్రభుత్వంలో సభలు, సమావేశాలను,నిరసన కార్యక్రమాలను, అణచివేతకు గురిచేయడాన్ని తక్షణమే వీరనాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా%శీ%.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్,బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,తదితరులు పాల్గొన్నారు...

## వీరభద్రం త్వరగా కోలుకొని ప్రజా ఉద్యమాలలో పాల్గొనాలి

సిపిఎం రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు...



**వైరా జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలుకు దెబ్బ తగిలి వైరా లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు శనివారం నాడు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకొని ప్రజా ఉద్యమాలలో తిరిగి పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకురాలు మెరుగు రమణ, డివిజన్ నాయకులు తోట నాగేశ్వరరావు, వీరభద్రం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## రైతుల కల నెరవేరింది

-నేడే పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం..

-కేంద్ర మంత్రి అమిత్ షా చేతుల మీదుగా..

-పార్టీలకతీతంగా వేలాదిగా తరలిరండి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లాలో పసుపు పండించే రైతుల కల నెరవేరిందని, ఎంపీ ధర్మపురి అరవింద్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని, పసుపు బోర్డు ప్రతిపక్షాలకు చెంపపెట్టు లాంటిదని బిజెపి నాయకులు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. బిజెపి నాయకులు మందుల బాలు, యాదాద్రి భాస్కర్, జెస్సు అనిల్, జీవి నరసింహారెడ్డిలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పసుపు రైతులు ఎదురుచూస్తున్న పసుపు బోర్డు కల ఎంపీ ధర్మపురి అరవింద్ తో సాకారమైందని, పసుపు రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని అన్నారు. ఆదివారం మధ్యాహ్నం 1:30 కు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కేంద్ర మంత్రి అమిత్ షా చేతుల మీదుగా పసుపు బోర్డు నూతన కార్యాలయం ప్రారంభోత్సవం ఉంటుందని ఈ కార్యక్రమానికి జిల్లాలోని రైతులు, ప్రజలు పార్టీలకతీతంగా వేలాదిగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. రైతులకు ఇచ్చిన మాట కోసం ధర్మపురి అరవింద్ పట్టువదలని విక్రమార్కుడిలా ప్రధాని మోడీ, మంత్రి అమిత్ షాలకు ఒప్పించి అంకాపూర్ గ్రామానికి చెందిన రైతుబిడ్డ పల్లె గంగారెడ్డిని తెలంగాణ రాష్ట్ర పసుపు బోర్డు చైర్మన్ గా చేశారని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి, బీజేవైఎం, యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబా పూర్ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు శ్రీనిధి చెక్కులు అందజేసిన అధికారులు



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం వేగవంతం కొరకు స్త్రీ నిధి ద్వారా ఆర్థిక సహాయం... అందజేసిన భీంగల్ ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ ఈ రోజు భీమ్ గల్ మండలం బాబాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరా క్రాంతి పథం %ఐజు-రా% ఆధ్వర్యంలో స్త్రీ నిధి ద్వారా ఇద్దరు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూపాయలు లక్ష చొప్పున లోను ఇవ్వడం జరిగింది కార్యక్రమం లొ మార్కెట్ డైరెక్టర్ చిన్న రెడ్డి ,ఏపీఎం రవీందర్,%జజ% లు శ్రీనివాస్ ఐకెపి మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యురాలకు శ్రీనిధి లోన్ రూపంలో లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందని చెప్పారు శ్రీనిధి లోన్ కి ఇంద్రమ్మ పథకానికి ఎలాంటి సంబంధం ఉండదు అని ఇది లోన్ మాత్రమే మహిళా సంఘాలకు ఇల్లు నిర్మాణం కోసం శ్రీనిధి లోను ఇవ్వబడిందని చెప్పారు ఐకెపి సీనియర్ సిసి ప్రస్తు నరేష్ %జశీ% లు నాయకులు నిజామాబాద్ జిల్లా మైనార్టీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ షేక్ మెహరాజ్ మాట్లాడుతూ బాబాపూర్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి సాయపడిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు ఇందిరమ్మ ఇండ్లకు రాజకీయ నాయకులకు ఎలాంటి ప్రమేయం లేదని అధికారులే ఇండ్లు లేని వాళ్లకు ఇంద్రమ్మ ఇల్లు కేటాయించిరని ఆయన మాటల్లో చెప్పుకోవచ్చారు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదవాళ్ల కోసం ఇండ్లు నిర్మాణం పథకాన్ని ప్రవేశపెట్టారని మా బాబాపూర్ గ్రామం ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో బాబ పూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఏమే కలీం గ్రామ ఉపాధ్యక్షుడు నవీన్ గ్రామ జనరల్ సెక్రెటరీ సలీం ఆమీర్ సమీర్ గ్రామ పెద్దలు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న అనిత



**ఆలేరు జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించి, అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ప్రపంచంలోనే గొప్ప కార్యక్రమంగా పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాము అనిత అభివర్ణించారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో ఇందిరమ్మ లబ్ధిదారులు ఎండి ఫాతిమా బేగం, పాశీకంటి వరలక్ష్మిల గృహ నిర్మాణం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పూజా తప్పకుండా అమలు చేస్తూ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎగ్గిడి శ్రీశైలం, మున్సిపల్ వార్డు అధికారి ఇంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు ఏలూరు భానుమతి, పాము శివకుమార్, పిట్టల పరంజ్యోతి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు...

## వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ని రైతులు వాడుకునేలా అవగాహన కల్పించాలి

ఎన్టీఆర్ వైద్య సేవ సక్రమంగా అమలయ్యేలా విజిలెన్స్ కమిటీ వేసి పర్యవేక్షించాలి

20 ఏళ్లు దాటిన పాఠశాల భవనాల స్థితిని తనిఖీ చేయాలి

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్



**కర్నూలు ప్రతినిధి జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ని రైతులు వాడుకునేలా అవగాహన కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన వ్యవసాయం – అనుబంధ శాఖలు, వైద్యం %ఉ% ఆరోగ్యం, పారిశుద్ధ్యం, విద్య అంశాల పై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.. సమావేశంలో మంత్రి టీజీ భరత్ తో పాటు కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, ఎమ్మెల్సీ మధుసూదన్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. వ్యవసాయం పై జరిగిన చర్చలో భాగంగా డ్రోన్ ల మంజూరు కు సంబంధించి జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 35 కాగా ఇందులో 17 గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి వివరించగా, మిగిలిన రైతు గ్రూపులను కూడా త్వరితగతిన ఏర్పాటు చేసి లక్ష్యాన్ని సాధించాలని మంత్రి జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. డ్రోన్ స్ప్రేయర్ ల వల్ల కలిగే ప్రయోజనాలు, లబ్ది గురించి మండల వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా నెట్వర్క్ ఆస్పత్రులు రోగుల నుండి డబ్బు తీసుకుంటున్నారని ఆదోని ఎమ్మెల్యే ప్రస్తావించగా మంత్రి స్పందించి పథకం సక్రమంగా అమలయ్యేలా విజిలెన్స్ కమిటీని వేసి పర్యవేక్షించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు..ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆక్సిజన్ అంశంలో లక్షలు, కోట్లు ఖర్చు పెడుతున్నారని, అంత ధర ఉందా అని ఈ అంశం మీద దృష్టి పెట్టి, వెరిఫై చేయాలని మంత్రి డిఎంహెచ్ఓ ను ఆదేశించారు.. ఆసుపత్రులలో ఐసీయూ, తదితర విభాగాలకు సంబంధించిన ముఖ్యమైన పరికరాలను ఏఎంసి (annual maintenance contract) లో కాకుండా సిఎంసి (%comprehensive maintenance contract%) లో తీసుకోవాలని మంత్రి సూచించారు. పారిశుద్ధ్యం అంశంపై చర్చలో భాగంగా బ్లీచింగ్ పౌడర్ లో నాణ్యత ఉండాలని, స్థానికంగా కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే చోట నుంచి నాణ్యత గా ఉన్న బ్లీచింగ్ పౌడర్ సరఫరా చేస్తే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని మంత్రి తెలిపారు.. విద్య పై చర్చలో భాగంగా ఉమ్మడి జిల్లాలో 20 నుండి 25 సంవత్సరాలు దాటిన పాఠశాలల భవనాల స్థితిని తనిఖీ చేయించాలని మంత్రి ఉమ్మడి జిల్లాల డిఈఓ లను ఆదేశించారు...పాతపడిన భవనాల్లో పిల్లలకు ప్రమాదాలు జరుగకుండా ముందుగానే ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. హంద్రీ నది మొదలు నుండి ఓల్డ్ టౌన్ చివర తుంగభద్రలో కలిసే వరకు సిల్ట్ బాగా పెరిగిపోయిందని, కొంచెం వరద వచ్చినా, సమీపంలో నివాసం ఉండే ఇళ్లల్లోకి నీరు వెళ్లే అవకాశం ఉందన్నారు.. ప్రతిపాదనలు సిద్ధం చేయమని చెప్పామని , చేశారా అని మంత్రి ఇరిగేషన్ ఎస్ఈ ని ఆరా తీశారు.. ప్రతిపాదనలు పంపామని ఎస్ఈ మంత్రి కి తెలుపగా, అందుకు సంబంధించిన ఒక కాపీ తనకు కూడా ఇవ్వాలని మంత్రి ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు...

# ఎస్ హెచ్ జి మహిళల జీవన ప్రమాణాల మెరుగుదలకు సూక్ష్మ ప్రణాళికలు రూపొందించాలి

ఉన్నతి, స్త్రీనిధి రుణాలు వేగవంతంగా రికవరీ చేయండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






**నంద్యాల ప్రతినిధి జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** స్వయం సహాయ సంఘాల మహిళల జీవన ప్రమాణాల మెరుగుదలకు, ఉపాధి కల్పించడానికి వార్షిక సూక్ష్మ ప్రణాళికలను త్వరితగతిన రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిఆర్డిఎ, వెలుగు అంశాలపై డిపిఎంలు, ఎపిఎంలు, సిసిలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రణాళికలను పటిష్టంగా రూపొందించి ముందుకు వెళ్లాలని తెలిపారు. పాడి పశువుల పెంపకంపై ఆసక్తి కలిగిన స్వయం సహాయ సంఘాలకు చేయూతను అందజేయాలన్నారు. అదే విధంగా కిచెన్ గార్డెన్స్, కంపోస్ట్ పిట్స్ కు సంబంధించి డ్వామా సిబ్బందితో సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని డిఆర్డిఎ పిడిని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం ఉన్నతి పథకం క్రింద సున్నా వడ్డీతో రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రుణాలు తిరిగి చెల్లింపు పై సంఘాలకు అవగాహన కల్పించి వాటి వసూళ్లపై ఏపిఎంలు దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జూన్ 30 వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు

జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా...



**కర్నూలు రూరల్ జూన్ 28 (అఖండ భూమి) :** జూన్ 30 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు %Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# పారదర్శకంగా సచివాలయ కార్యదర్శుల బదిలీలు

నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు







**కర్నూలు కార్పొరేషన్ జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 5 మార్గదర్శకాల ప్రకారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అర్బన్ సచివాలయాల కార్యదర్శుల బదిలీలు పారదర్శకంగా చేపట్టినట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కౌన్సిల్ హాల్లో బదిలీలపై కౌన్సిల్ నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మొత్తం 308 సచివాలయాలు ఉండగా, 173 అడ్మినిస్ట్రేటివ్, 235 ఎడ్యుకేషన్, 248 వెల్ఫేర్, 208 శానిటేషన్ కార్యదర్శులు ఒకేచోట ఐదేళ్లు పూర్తి చేసుకున్నారన్నారు. వీరికి ప్రస్తుతం పని చేస్తున్న వార్డు, వారి సొంత వార్డు మినహా ఇతర వార్డులకు బదిలీలు చేయనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఆదివారం ప్లానింగ్, అమెనిటీస్ కార్యదర్శుల బదిలీలపై కౌన్సిల్ జరగనుందని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, ప్రజారోగ్య అధికారి విశ్వేశ్వర్ రెడ్డి, ఆదోని కమిషనర్ ఎం.క్రిష్ణ, నందికొట్కూరు కమిషనర్ బేబి, డోన్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, ఎమ్మిగనూరు కమిషనర్ ఎం.గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కొండెక్కిన కోడిగుడ్ల ధరలు...

వినియోగదారుల జేబులకు చిల్లు..



**వెల్దుర్తి / కర్నూలు జూన్ 28 (అఖండ భూమి) :** పేదవాడికి అందనంత దూరంలో కోడిగుడ్ల ధరలు. దాదాపు వారం రోజుల నుండి కోడిగుడ్ల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. సామాన్యుడు కోడిగుడ్లను కొని తినే పరిస్థితులలో లేదు. కోడిగుడ్ల ధరలు లైవ్ రూ. 6.20 పైసలు ఉండగా రిటైల్ అమ్మకాలు మాత్రం రూ. 7.10 పైసలకు పెరిగింది. దీంతో వినియోగదారులు లబోదిబోమంటున్నారు. ప్రతి మనిషికి నిత్యం వాడి ఆరోగ్య ప్రయోజనాలను పెంచుకునే కోడిగుడ్లు మాత్రం పేదవాడికి అందని ద్రాక్షాయనిగా మారింది. దీంతో పేదవాడు మాత్రం కోడిగుడ్డు వైపు చూడనంత దూరంలో ఉన్నట్లు సమాచారం. ఒక మండల కేంద్రంలో మాత్రం రూ. 7. 10 రూపాయలు ఉండగా పల్లె ప్రాంతాలలో మాత్రం ఎనిమిది రూపాయలకు పెంచి వినియోగదారుల నడ్డి విరుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ప్రోటీన్ రూపంలో ఉపయోగపడే కోడుగుడ్డు ధరలు తగ్గించి వినియోగదారులకు చేరువలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# లక్ష్మీనగరం సచివాలయానికి తాళం



**వెల్దుర్తి జూన్ 28 (అఖండ భూమి) :** మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామం నందు సచివాలయానికి తాళం వేసిన ఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు రైతులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. ప్రతిరోజు సచివాలయానికి వేళా పాలలు లేకుండా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వారిష్టాలనుసారంగా విధులు నిర్వహిస్తున్నట్లు అధికారుల సమాచారం మేరకు తెలిసింది. అటెండెన్స్ రిజిస్టర్ లో గానీ, మూమెంట్ రిజిస్టర్ లో గానీ ఎటువంటి సమాచారం లేకుండా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. రైతుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని రైతులు ప్రజలు వాపోతున్నారు. సచివాలయ ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వహించే విధంగా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ మండల ప్రజలు కోరుతున్నారు.

# జిల్లాను చెత్త రహితంగా రూపొందించడంలో బాధ్యతగా పనిచేయాలి






స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ కార్యక్రమాలలో మెరుగైన ఫలితాలు సాధించాలిలి

పిఆర్ వన్ యాప్ లో సరైన డేటాను నమోదు చేయండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల కలెక్టరేట్ జూన్ 28 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లాను చెత్త రహితంగా రూపొందించడంలో బాధ్యతయుతంగా పనిచేయాలని ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, పంచాయతీ కార్యదర్శిలను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ 2025 పై ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, పంచాయతీ కార్యదర్శిలకు ఒకరోజు జిల్లా స్థాయి వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాను పారిశుద్ధ్యపరంగా పరిశుభ్రంగా ఉండేలా చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. జిల్లాకు స్వచ్ఛ సర్వేక్షణ టీమ్స్ రావడం జరుగుతోందన్నారు. అకడమిక్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న గ్రామాలను పరిశీలించి అక్కడ నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పరిశుభ్రంగా ఉన్న గ్రామాలకు ర్యాంకులు కేటాయిస్తారని చెప్పారు. అందుకు ఐఐఎంఎస్ డేటా నుండి వారు ఎంపిక చేసుకున్న గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షణ అంశాలపై నిర్వహిస్తున్న కార్యకలాపాలను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిశుభ్రతను బట్టి మార్కులు నిర్ణయించడం జరుగుతోందన్నారు. గ్రామంలో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సంత మార్కెట్లు, అంగన్వాడీ, పాఠశాలలు, ఎక్కువ జన సమూహాలు ఉండే ప్రాంతాలలో స్వచ్ఛత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఈఓఆర్డిలు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా శ్రద్ధ చూపాలన్నారు. అదే విధంగా పిఆర్ వన్ యాప్ లో సరైన వివరాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాల ఫోటోలను వెక్టార్ హైజీన్ యాప్ లో ఆశా, ఎఎన్ఎంలు అప్లోడ్ చేయగానే, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు వెంటనే చెత్తను క్లియర్ చేయాలని సదరు అంశాన్ని కూడా ఆశా, ఎఎన్ఎంలు ధృవీకరించాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా వర్షాకాలంలో డయేరియా ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంటుందని అందుకు ఎంపిడిఓలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పిజిఆర్ఎస్ సర్వే, గ్రామ సచివాలయ సర్వేలపై ముఖ్యమంత్రి నేరుగా సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. జిల్లా, మండలంలో నిర్వహించే సర్వేలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనంకు సంబంధించి వస్తున్న దరఖాస్తులను నేరుగా ఎంపిడిఓలు పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చూడాలన్నారు. వైద్య సహాయం, ఆర్థిక సహాయం కోసం ప్రజలు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే వెంటనే జిల్లా యంత్రాంగానికి పంపాలని, వాటిని పరిశీలించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ లో అమలు చేయాల్సిన కార్యక్రమాలు, చేపట్టాల్సిన చర్యలు తదితరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్ అవగాహన కల్పించారు ఈ సమావేశంలో డిపిఓ లలితా బాయి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిఎల్పిఓ మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక బ్యాటరీల తయారీ వాహనాల విద్యుద్ధీకరణపై ఐఐటీలతో హ్యుండాయ్ పార్టనర్ షిప్




పర్యావరణ పరిరక్షణ, పెట్రోల్ లేదా డీజిల్ స్థానే వాహనాలు నడిచేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ ఇంధన వనరులపైనే అందరూ దృష్టిని కేంద్రీకరించారు. ఎలక్ట్రిక్, సీఎన్జీతోపాటు హైబ్రీడ్ మోడల్ వాహనాల తయారీకి ఆటోమొబైల్ సంస్థలు మొగ్గు చూపుతున్నాయి. ఈ క్రమంలో ఎలక్ట్రిక్ కార్లలో వాడే బ్యాటరీలు, వాహనాల విద్యుద్ధీకరణ రంగాల్లో సహకారాత్మక పరిశోధనా వ్యవస్థ రూపకల్పన కోసం దేశంలోని మూడు ఐఐటీలతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు హ్యుండాయ్ మోటార్ గ్రూప్ తెలిపింది. ఇందుకోసం వచ్చే ఐదేండ్లలో 70 లక్షల డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నది. బహుళ సెగ్మెంట్ల మొబిలిటీ వాహనాలు తయారు చేస్తున్న హ్యుండాయ్ మోటార్ గ్రూప్ ఈ మేరకు ఐఐటీ ఢిల్లీ, ఐఐటీ బాంబే, ఐఐటీ మద్రాస్ సంస్థలతో ఈ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నది. 2025-2029 మధ్య 70 లక్షల డాలర్ల పెట్టుబడులు పెట్టాలన్నది హ్యుండాయ్ మోటార్ గ్రూప్ సంకల్పం. ఈ సహకార భాగస్వామ్య ఒప్పందంలో భాగంగా ఢిల్లీ ఐఐటీలో 'హ్యుండాయ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (హెచ్ఓఈ)' ఏర్పాటు చేస్తుంది. హ్యుండాయ్ మోటార్ గ్రూప్ నుంచి 'హెచ్ఓఈ' స్పాన్సర్ షిప్ లు తీసుకొస్తుంది. భారత్ మార్కెట్కనుగుణంగా తయారు చేసే వాహనాల్లో అత్యాధునిక బ్యాటరీలు, విద్యుద్ధీకరణ వ్యవస్థల రూపకల్పనే 'హెచ్ఓఈ' ప్రధాన లక్ష్యంగా ఉంది. హ్యుండాయ్ భారత్లో ప్రతిభావంతులైన నిపుణులతో కూడిన నెట్ వర్క్ ఏర్పాటు చేస్తుంది. ఈ ఒప్పందంలో భాగంగా దక్షిణ కొరియా, భారత్ మధ్య బ్యాటరీల తయారీకి సాంకేతికతతోపాటు నిపుణుల బదిలీకి చర్యలు తీసుకుంటుందని హ్యుండాయ్ ఆర్ అండ్ డీ ప్లానింగ్, కోఆర్డినేషన్ సెంటర్ హెడ్ నక్సప్ సంగ్ తెలిపారు. ఈ భాగస్వామ్యాలతో భారత్లో తన వ్యాపార లావాదేవీలను విస్తరించాలని హ్యుండాయ్ మోటార్ గ్రూప్ భావిస్తున్నది. మొబిలిటీ, స్టీల్, నిర్మాణ రంగం, లాజిస్టిక్, ఫైనాన్స్, ఐటీ, సర్వీస్ రంగాల్లో హ్యుండాయ్ మోటార్ గ్రూప్ సేవలందిస్తున్నది.

# ఉపాధ్యాయుల చేతుల్లోనే దేశ భవిష్యత్








**క్రిష్ణగిరి జూన్ 28 (అఖండ భూమి న్యూస్) :** ఉపాధ్యాయుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని మాజీ జెడ్పిటిసి సభ్యులు కె ఈ జయన్న అన్నారు. శనివారం మండలంలోని అమకతాడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తు బదిలీపై వెళ్తున్న ఆరుగురు ఉపాధ్యాయులను గ్రామ పెద్దలతో కలిసి ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ దేశం అభివృద్ధి చెందాలన్న అందులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు ఉత్తమ బోధనలు బోధించి తద్వారా వారు భవిష్యత్తులో ఉత్తమ స్థానాలకు ఎదిగేలా చేయగలిగేది ఒక గురువులకే సాధ్యమన్నారు. నేడు ప్రపంచంలో మానవులు అంతరిక్షానికి అత్యంత సులువుగా వెళ్లి వస్తున్నారని దీని వెనుక ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు. ఏ రంగంలోనైనా ఉత్తమ స్థాయికి ఎదిగిన వారు తమ గురువులను ఎప్పటికీ మరువరని, తమ వద్ద విద్యను అభ్యసించిన విద్యార్థులు గొప్ప స్థాయిలో ఉంటే ఆ గురువులు ఎంతో ఆనందిస్తారన్నారు. అనంతరం సన్మాన గ్రహీత ఉపాధ్యాయులు మాట్లాడుతూ బదిలీల్లో భాగంగా క్రిష్ణగిరి మండలం విడిచి వెళుతున్నామని తమకు అవకాశం వస్తే మళ్లీ ఇదే మండలంలో పదవి విరమణ పొందాలని ఆశగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణయ్య, గ్రామ పెద్దలు వీరభద్రుడు, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు , సుధాకర్, ఎల్ల రాజు, హనుమంతు, గ్రామ కార్యదర్శి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇది గమనించారా.! బంగారం ధర మళ్లీ పెరిగింది తులం ఎంతంటే

తగ్గిందనుకున్న బంగారం ధర.. మళ్లీ భారీగా పెరగడం మొదలుపెట్టింది. నిన్నటితో పోలిస్తే దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 430 మేరకు పెరగగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 400 మేరకు ఎగబాకింది. మరి దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా. ఢిల్లీ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 77,940కు చేరుకుంది. అలాగే 22 క్యారెట్ల బంగారం ధర రూ. 71,460గా ఉంది. ఇక హైదరాబాద్తో పాటు కోల్కతా, చెన్నై, బెంగళూరు, ముంబై, కేరళలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,310గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 77,790గా కొనసాగుతోంది.

**వెండి ధరలు ఇలా..**

బంగారం ధరలు తగ్గినట్టే తగ్గి.. మళ్లీ పెరుగుతుంటే.. వెండి ధరలు మాత్రం తగ్గుముఖం పట్టాయి. గడిచిన రెండు రోజుల్లో సుమారు రూ. 600 మేరకు తగ్గాయి వెండి ధరలు. నిన్న స్థిరంగా కొనసాగిన వెండి ధర.. ఇవాళ రూ. 100 మేరకు తగ్గింది. ఢిల్లీ, కోల్కతా, బెంగళూరు, ముంబైలో కిలో వెండి రూ. 90,900గా ఉంది. అలాగే హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో కిలో వెండి రూ. 99,400 కాగా, కేరళ, చెన్నైలో కూడా కిలో వెండి రూ. 99,400గా కొనసాగుతోంది. కాగా, ఈ ధరలు బుధవారం ఉదయం ఆరు గంటలకు నమోదైనవిగా గమనించగలరు. బంగారం కొనే ముందు ఒకసారి ధరలు చెక్ చేసుకోవడం బెటర్. ఇక లేటెస్ట్ బంగారం ధరలను తెలుసుకోవడానికి, మీరు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.



